VELTHURU TELUGU DAILAY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
మంగళవారం, 05 మే 2026
సంపుటి: 07 సంచిక: 332
పేజీలు: 12 వెల: రూ. 5/
Velthuru Newspaper
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH



విద్యుత్ అక్రమాలపై
## సీబీఐ ఎంక్వైరీ

విద్యుత్ కొనుగోళ్ల అవినీతి ఆరోపణలపై కీలక నిర్ణయం.. జస్టిస్ మదన్ బి. లోకూర్ కమిషన్ నివేదికపై కేబినెట్ చర్చ.. అంతర్రాష్ట్ర అంశాల దృష్ట్యా కేంద్ర అన్వేషణ బ్యూరో దర్యాప్తుకు అప్పగింపు
నిష్పాక్షిక విచారణ అవసరమని మంత్రివర్గం అభిప్రాయం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం

2

# విభజన రాజకీయాలకు చెంపపెట్టు

**దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు**
- అన్ని రాష్ట్రాల్లోనూ డబుల్ ఇంజిన్ సర్కారు ఖాయం
- స్టాలిన్ ఓటమిని ఉదాహరణగా ప్రస్తావన
- రేవంత్‌రెడ్డి రాజకీయ ధోరణిపై విమర్శలు
- మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం
- దేశవ్యాప్తంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల లక్ష్యం
- కరీంనగర్ కాల్పుల బాధితులకు పరామర్శ
- బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన కేంద్ర మంత్రి
- ఘటనను రాజకీయ కోణంలో చూడొద్దని సూచన
- యాజమాన్యంతో మాట్లాడి అండగా ఉండాలని విజ్ఞప్తి

కరీంనగర్ వెలుతురు మే 04:

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలంగాణ రాజకీయాలపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ లకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని విమర్శించారు.కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జ్యువెల్లరీ దుకాణ కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను విభజించే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధి, పరిపాలన ఆధారంగా తీర్పు ఇస్తారని, తాజా ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.తమిళనాడు రాజకీయాలను ఉదాహరణగా ప్రస్తావించిన బండి సంజయ్, అక్కడ సీఎం స్థాయి నాయకుడు తన సొంత నియోజకవర్గంలో ..మిగతా 2లో



# సొంత నియోజకవర్గంలో ఓడిన స్టాలిన్

**కొళత్తూర్‌లో టీవీకే అభ్యర్థి చేతిలో ఓటమి**

- వరుసగా మూడు విజయాలకు బ్రేక్
- 1996 తర్వాత స్టాలిన్‌కు ఇదే తొలి ఓటమి
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు విరుద్ధంగా ఫలితాలు
- ఉదయనిధి స్టాలిన్ ఆధిక్యంలో కొనసాగింపు

2





# తమిళ రాజకీయాల్లో సంచలనం

- టీవీకే అనూహ్య విజయం .. దారుణంగా పతనమైన డీఎంకే
- 100కు పైగా స్థానాల్లో టీవీకే ముందంజ..
- కొత్త రాజకీయ అధ్యాయం
- తమిళనాడులో శక్తిసామ్యాన్ని మార్చేసిన ఎన్నికల ఫలితాలు
- మూడో స్థానానికి పడిపోయిన డీఎంకే.. ఊహించని పరిణామం
- వారసత్వ రాజకీయాలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి
- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత
- సనాతన ధర్మంపై వ్యాఖ్యలు ఎన్నికల్లో కీలక అంశం
- తిరుప్పరకుండ్రం వివాదం హిందూ ఓటర్లను ప్రభావితం చేసింది

చెన్నై వెలుతురు మే 04:

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులకు దారి తీస్తున్నాయి. ఇప్పటి వరకు స్థిరంగా ఉన్న శక్తిసామ్యాన్ని పూర్తిగా మార్చేస్తూ కొత్త రాజకీయ శక్తిగా తమిళగ వెత్రి కళగం ఎదుగుతోంది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన ఈ పార్టీ 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ అధికారానికి దగ్గరగా చేరుకోవడం సంచలనంగా మారింది. ఇది కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాకుండా, తమిళ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ఆరంభానికి సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే సమయంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం పార్టీ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అగ్రస్థానంలో నిలిచిన ఈ పార్టీ ప్రస్తుతం మూడో స్థానానికి పడిపోవడం విశేషం. ప్రస్తుతం డీఎంకే సుమారు 58 స్థానాల్లో ..మిగతా 2లో



2

బెంగాల్‌లో బీజేపీ
## జయభేతనం

- కూలిన టీఎంసీ కంచుకోట
- 15 ఏళ్ల ఆధిపత్యానికి తెరదించిన కమలనాథులు
- దీదీకి అంచనాలకు మించిన గట్టి ఎదురుదెబ్బ
- 2021లో ఎదురైన పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకున్న బీజేపీ
- మహిళలు, యువత, రైతులపై దృష్టి సారించిన మేనిఫెస్టో..ఉత్తర బెంగాల్‌లో బీజేపీ పట్టు కీలకం
- భద్రత, చొరబాట్ల అంశాలను ఎజెండాగా మలిచిన కమలనాథులు



పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
## స్పష్టమైన ఆధిక్యం

- రూ30 స్థానాల్లో 17 సీట్లు గెలుచుకున్న ఎన్నార్ కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు కేవలం 6 స్థానాలకే పరిమితం
- టీవీకేకు మూడు సీట్లు
- ఇతరులకు మూడు చోట్ల విజయం
- స్పష్టమైన మెజారిటీ దిశగా ఎన్నార్ కాంగ్రెస్
- ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం
- ప్రత్యర్థి పార్టీలకు ఎదురుదెబ్బ

2



కేరళలో కాంగ్రెస్
## ఘన విజయం


- ఇండియా కూటమి బలోపేతానికి సంకేతం
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్
- కేరళలో యుడిఎఫ్ ఆధిక్యం చరిత్రాత్మకం
- తెలంగాణ ప్రచారం
- ప్రభావం చూపిందని వ్యాఖ్య
- తమిళనాడులో విజయ్ విజయం పై అభినందనలు
- బెంగాల్‌లో బీజేపీపై తీవ్ర ఆరోపణలు

11

# ఎన్డీయేకు దేశంలో పెరుగుతున్న బలం

- బెంగాల్, అస్సాంలో ఎన్డీయే ఆధిక్యం
- మోదీ నాయకత్వంపై విశ్వాసానికి నిదర్శనమని వ్యాఖ్య
- కూటమి మరింత బలపడిందని అభిప్రాయం
- మోదీ, అమిత్ షా, నితిన్ నబీన్‌కు అభినందనలు
- విజేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు
- ఎక్స్ వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ వెలుతురు మే 04: పశ్చిమబెంగాల్, అస్సాంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా మలుపు తిరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. రాష్ట్రాల వారీగా వెలువడుతున్న ఫలితాల్లో ఎన్డీయే కూటమి ముందంజలో నిలవడం దేశ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. గత ..మిగతా 2లో



బెంగాల్ సీఎం రేసులో
## సువేందు, దిలీప్



11

## ఫలించిన హిమంత వ్యూహం

- అసెంబ్లీ ఫలితాల్లో బీజేపీ ఆధిక్యం..
- విజయ దిశగా పయనం
- సీఎం హిమంత బిశ్వ శర్మ వ్యూహాలు
- గెలుపుకు బలమైన ఆధారం
- సంక్షేమ పథకాలతో ప్రజల్లో విశ్వాసం
- పెంపొందించిన నాయకత్వం
- అభివృద్ధి ప్రాజెక్టులతో రాష్ట్ర ముఖచిత్రం మార్చిన ప్రభుత్వం
- ప్రాంతీయ పార్టీలతో పొత్తులు..
- కాంగ్రెస్ వ్యతిరేక ఓట్ల ఏకీకరణ
- హిందూ ఓట్ల సమీకరణలో కీలక పాత్ర పోషించిన సీఎం



2

## యూపీఎస్సీ అభ్యర్థులకు వరంగా 'ప్రెప్‌మంకీ' యాప్

హైదరాబాద్, వెలుతురు మే 4:

యూపీఎస్సీ సహా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన మార్గదర్శకత్వం అందించేందుకు రూపొందించిన 'ప్రెప్‌మంకీ' అనే కృత్రిమ మేధస్సు ఆధారిత యాప్‌ను మిగతా 11లో



## కేరళ లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

హైదరాబాద్ వెలుతురు మే 04:

డా,,బి. ఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఉన్నంత వరకు,ప్రజాస్వామ్యం ఉన్నంత మేరకు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్తా భారత్ అసాధ్యం.. ప్రజాస్వామ్యాలకు వేదిక అయిన కాంగ్రెస్ పార్టీ దేశంలో మళ్ళీ అధికారంలోకి వస్తుంది. బీజేపీ విభజన పేరుతో మతతత్వం ..మిగతా11 లో



## పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
# స్పష్టమైన ఆధిక్యం

పుదుచ్చేరి వెలుతురు ఏప్రిల్ 30:

పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టమైన తీర్పును వెల్లడించాయి. మొత్తం 30 స్థానాలకు గాను ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ 17 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ ఫలితాలతో ఆ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మరింత దగ్గరైంది. ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కేవలం 6 స్థానాలకే పరిమితమైంది. గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక టీవీకే పార్టీ మూడు స్థానాల్లో విజయం సాధించగా, ఇతర పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు మరో మూడు చోట్ల గెలుపొందారు. దీంతో అసెంబ్లీలో చిన్నపార్టీల ప్రాధాన్యం కూడా కొంత మేర పెరిగినట్టు కనిపిస్తోంది. ఎన్నార్ కాంగ్రెస్ సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదని, పార్టీ నిర్వహించిన విస్తృత ప్రచారం, స్థానిక సమస్యలపై దృష్టి, అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు కీలక పాత్ర పోషించినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్లు స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఒకే పార్టీకి మెజారిటీ ఇవ్వడం గమనార్హం. ఈ ఫలితాలతో ఎన్నార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా అడుగులు వేయడం ఖాయమైంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యను దాటడంతో పార్టీకి అధికార పీఠం అందుబాటులోకి వచ్చింది. త్వరలోనే ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆశించిన ఫలితాలు రాకపోవడంతో అంతర్గత సమీక్షకు సిద్ధమవుతోంది. ఏ అంశాలు ప్రతికూలంగా మారాయి, ఎక్కడ లోపాలు జరిగాయి అనే విషయాలపై విశ్లేషణ ప్రారంభించే అవకాశముంది. టీవీకే పార్టీ మూడు స్థానాల్లో గెలవడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర రాజకీయాల్లో తమ ఉనికిని చాటుకునే దిశగా ఈ ఫలితాలు సహకరిస్తాయని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇతరులు, స్వతంత్ర అభ్యర్థులు సాధించిన మూడు స్థానాలు కూడా రాజకీయ సమీకరణాల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా భవిష్యత్ రాజకీయాల్లో వీరి మద్దతు కీలకమయ్యే అవకాశం ఉంది. మొత్తంగా పుదుచ్చేరిలో ఓటర్లు స్పష్టమైన తీర్పునిచ్చి ఎన్నార్ కాంగ్రెస్‌ను ముందుకు నెట్టారు. స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు అనుకూలంగా ఈ ఫలితాలు ఉన్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త దిశను సూచిస్తున్నాయి. ఒకవైపు ప్రధాన పార్టీకి మెజారిటీ ఇవ్వడం, మరోవైపు చిన్న పార్టీలకు కూడా ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఓటర్లు సమతూకాన్ని పాటించినట్టు కనిపిస్తోంది

## విద్యుత్ అక్రమాలపై
# సీబీఐ ఎంక్వైరీ

హైదరాబాద్ వెలుతురు మే 04:

గత ప్రభుత్వ కాలంలో విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులలో అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై తదుపరి దర్యాప్తు కోసం కేసును కేంద్ర అన్వేషణ బ్యూరో (సీబీఐ)కు అప్పగించాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జస్టిస్ మదన్ బి. లోకూర్ నేతృత్వంలోని కమిషన్ సమర్పించిన 114 పేజీల నివేదికపై రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కేబినెట్ విస్తృతంగా చర్చించింది. అంతర్రాష్ట్ర అంశాలు ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రమేయం ఉన్న నేపథ్యంలో సమగ్రమైన, నిష్పాక్షిక దర్యాప్తు అవసరమని భావించిన మంత్రివర్గం సీబీఐ విచారణకు అప్పగించాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాకు వివరాలు వెల్లడించారు.రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఆయా జిల్లాల ఇంచార్జ్ మంత్రులు పరిస్థితులను సమీక్షించి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భూముల మార్కెట్ విలువల్లో భారీ వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో ధరలను శాస్త్రీయ పద్ధతిలో సవరించాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నెల చివరి వారంలో సవరించిన విలువలను అమల్లోకి తీసుకురావాలని సూచించింది. ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం చెల్లిస్తున్న పరిహారం రేట్లపై ఉన్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకుని రేట్ల పునర్నిర్ణయానికి ఆమోదం తెలిపింది. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి ముందుగా 10 శాతం చెల్లించి, మిగతా మొత్తాన్ని 90 రోజుల్లో చెల్లించే వెసులుబాటు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, టీఎస్ఏటీ నెట్‌వర్క్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి ఒకే నిర్వహణలో ఉంచాలని నిర్ణయించింది. నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు అప్పగించే ఎంఓయూకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్ బాధ్యతలను ఎన్‌డీడీబీ నిర్వహించనుంది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పైలట్ ప్రాజెక్టుగా పలు ప్రాంతాల్లో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ పన్నులను క్లియర్ చేసేందుకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ విధానానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆధునిక కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు 42 ఎకరాల భూమి కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## ఎన్డీయేకు దేశంలో పెరుగుతున్న బలం

**(మొదటి పేజీ తరువాయి)**

గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని అన్నారు. ఎన్డీయే కూటమి దేశవ్యాప్తంగా మరింత బలపడుతోందని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్, అస్సాం వంటి కీలక రాష్ట్రాల్లో కూటమి ఆధిక్యం సాధించడం ద్వారా రాజకీయ సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ లకు చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్నికల వ్యూహరచన, పార్టీ బలోపేతం, కార్యాచరణలో వీరి పాత్ర కీలకమని ఆయన కొనియాడారు. అలాగే ఎన్డీయే కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని విజేతలకు సూచించారు. కూటమి విజయానికి కృషి చేసిన పార్టీ కార్యకర్తలను కూడా చంద్రబాబు అభినందించారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పనిచేసిన కార్యకర్తల అంకితభావం, శ్రమ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (పూర్వం ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ పోస్టు చేశారు. తన సందేశంలో ఎన్డీయే విజయాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో కూటమి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలు కేంద్ర నాయకత్వంపై ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో వరుస విజయాలు సాధించడం ద్వారా ఎన్డీయే స్థానం మరింత బలపడుతోందని అన్నారు. ఇక ఈ ఫలితాలు రాబోయే ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలపై ప్రభావం పడే అవకాశం ఉండగా, జాతీయ రాజకీయాల్లో ఎన్డీయే ఆధిపత్యం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తంగా, పశ్చిమబెంగాల్, అస్సాం ఫలితాలపై చంద్రబాబు స్పందన జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్డీయే విజయంపై ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్ర నాయకత్వాన్ని ప్రశంసించిన తీరు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# తమిళ రాజకీయాల్లో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే ఆధిక్యంలో కొనసాగుతుండటం పార్టీ శక్తి ఎంతగా క్షీణించిందో సూచిస్తోంది. ఈ ఫలితాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా వారసత్వ రాజకీయాలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి ప్రధానంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తర్వాత పార్టీ భవిష్యత్తును నడిపించబోయే నాయకుడిగా ఎదిగిన ఉదయనిధి స్టాలిన్ ప్రవర్తన, వ్యాఖ్యలు పార్టీకి ప్రతికూలంగా మారాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాజకీయాల్లో మాట ఎంత కీలకమో ఈ ఎన్నికలు మరోసారి స్పష్టం చేశాయి. ఉదయనిధి స్టాలిన్ పలుసార్లు చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. ముఖ్యంగా సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదమయ్యాయి. సనాతన ధర్మాన్ని వ్యాధులతో పోల్చడం, దాన్ని నిర్మూలించాలనే అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వ్యాఖ్యలు మెజారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై న్యాయస్థానాల నుంచి కూడా స్పందన రావడం గమనార్హం. మద్రాస్ హైకోర్టు కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యంగా ఈ వివాదాలపై పార్టీ అధినేత స్టాలిన్ స్పష్టమైన ఖండన చేయకపోవడం కూడా ప్రజల్లో అసంతృప్తికి దారితీసిందని చెబుతున్నారు. ఇక పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఇది డీఎంకే పై ఒక ప్రత్యేక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న భావనను బలపరిచింది. ఫలితంగా, ఎన్నికల సమయంలో ఈ అంశం కీలక ప్రచార ఆయుధంగా మారింది. తిరుప్పరకుండ్రం వివాదం కూడా డీఎంకేకు పెద్ద దెబ్బగా మారింది. తిరుప్పరకుండ్రం సుబ్రమణ్యస్వామి ఆలయం కు సంబంధించిన అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్న ఈ ప్రాంతంలో హిందూ సంఘాలు చేసిన డిమాండ్లపై ప్రభుత్వం తీసుకున్న వైఖరి వివాదాస్పదమైంది.న్యాయస్థానం అనుమతి ఇచ్చినప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వంపై విమర్శలకు కారణమైంది. ఈ పరిణామాలు హిందూ ఓటర్లలో అసంతృప్తిని పెంచినట్లు భావిస్తున్నారు.ముఖ్యంగా మైనారిటీ వర్గాలను సంతృప్తి పరచడంపై అధిక ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు డీఎంకేకు వ్యతిరేకంగా మారాయి. ఈ భావన ఎన్నికల ఫలితాల్లో ప్రతిఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇదే సమయంలో డీఎంకే ప్రచారం చేసిన అభివృద్ధి నమూనా, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. 'ద్రవిడ మోడల్' అనే పేరుతో చేసిన ప్రచారం కంటే భావోద్వేగ అంశాలే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రజలు అభివృద్ధి కంటే తమ ఆత్మగౌరవం, విశ్వాసాలకు ప్రాధాన్యం ఇచ్చారని విశ్లేషణలు సూచిస్తున్నాయి. మరోవైపు టీవీకే మాత్రం ఈ అసంతృప్తిని సమర్థంగా వినియోగించుకుంది. ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతూ ప్రజల్లో మార్పు అవసరాన్ని ప్రతిబింబించింది. యువత, మధ్యతరగతి ఓటర్లలో ఈ పార్టీకి గణనీయమైన మద్దతు లభించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, తమిళనాడు ఎన్నికల ఫలితాలు కేవలం ప్రభుత్వ మార్పుకే పరిమితం కాకుండా రాజకీయ ధోరణుల్లో మార్పుకు సంకేతంగా నిలుస్తున్నాయి. టీవీకే విజయం కొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతుండగా, డీఎంకే పరాజయం పార్టీకి అవసరాన్ని గుర్తుచేస్తోంది. భవిష్యత్తులో తమిళ రాజకీయాలు మరింత పోటీగా మారనున్నాయనే సంకేతాలు ఈ ఫలితాలు స్పష్టంగా ఇస్తున్నాయి.

## సొంత నియోజకవర్గంలో ఓడిన స్టాలిన్

చెన్నై వెలుతురు మే 04:

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాలను కుదిపేస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కు కొళత్తూర్ నియోజకవర్గంలో అనూహ్య పరాజయం ఎదురవడం సంచలనంగా మారింది. వరుసగా మూడు సార్లు గెలిచిన ఆయన ఈసారి ఓటమి పాలవడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన స్టాలిన్‌పై టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు సుమారు 9 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రారంభం నుంచి ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో కొన్ని రౌండ్ల వరకు స్టాలిన్ ఆధిక్యంలో ఉన్నప్పటికీ, తరువాతి దశల్లో పరిస్థితి మారింది. చివరకు టీవీకే అభ్యర్థి స్పష్టమైన మెజారిటీతో విజయం దిశగా దూసుకెళ్లి ఫలితాన్ని తనవైపు తిప్పుకున్నారు. ఈ ఫలితం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా కొళత్తూర్ వంటి బలమైన కోటలో స్టాలిన్ ఓడిపోవడం డీఎంకే శ్రేణులకు షాక్‌గా మారింది. గత ఎన్నికల్లో భారీ మెజారిటీలతో గెలిచిన ఆయనకు ఈసారి ప్రజాభిప్రాయం అనూహ్యంగా మారినట్టు స్పష్టమవుతోంది. స్టాలిన్‌కు ఇది 1996 తర్వాత తొలి ఓటమి కావడం గమనార్హం. అప్పటి నుంచి రాజకీయంగా ఎదుగుతూ వస్తున్న ఆయనకు ఈ ఫలితం వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నాయకుడు తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం అరుదైన పరిణామంగా రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. ఇక ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఈసారి పూర్తిగా తారుమారయ్యాయి. ఎక్కువగా డీఎంకే కూటమికే అనుకూలంగా ఫలితాలు వస్తాయని అంచనా వేసినప్పటికీ, వాస్తవ ఫలితాల్లో టీవీకే అనూహ్యంగా ముందంజలో నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో టీవీకే అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగడం రాజకీయ సమీకరణాలను మార్చేస్తోంది. కొళత్తూర్‌లో స్టాలిన్ ఓటమి వెనుక స్థానిక అంశాలు, అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయం, అలాగే ప్రత్యర్థుల వ్యూహాలు కీలక పాత్ర పోషించినట్టు విశ్లేషకులు చెబుతున్నారు. టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు స్థానిక స్థాయిలో బలమైన ప్రచారం నిర్వహించడంతో పాటు, ఓటర్లను ప్రభావితం చేయడంలో విజయవంతమయ్యారని సమాచారం.అయితే, డీఎంకే శిబిరానికి కొంత ఊరటనిచ్చే అంశం ఏమిటంటే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ తన నియోజకవర్గంలో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయన విజయం దిశగా దూసుకెళ్తుండటం పార్టీకి కొంత ఊరట కలిగిస్తోంది. యువ నాయకుడిగా ఎదుగుతున్న ఉదయనిధి ఫలితం భవిష్యత్ రాజకీయాలకు సంకేతంగా భావిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ ఫలితాలు కీలక మార్పులకు దారితీయనున్నాయి. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకి ఇది హెచ్చరికగా భావిస్తున్నారు. ప్రజల అభిప్రాయంలో మార్పు వస్తే ఎవరైనా ఓడిపోవచ్చని ఈ ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి. డీఎంకే వర్గాలు మాత్రం ఈ ఫలితాలను సమీక్షించేందుకు సిద్ధమవుతున్నాయి. ఎక్కడ లోపాలు జరిగాయి, ఏ అంశాలు ప్రతికూలంగా మారాయి అనే దానిపై విశ్లేషణ ప్రారంభించనున్నట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. భవిష్యత్ వ్యూహాలను కూడా ఈ ఫలితాల ఆధారంగా రూపొందించే అవకాశం ఉంది. మరోవైపు, టీవీకే శ్రేణులు ఉత్సాహంతో ఉప్పొంగుతున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిని ఓడించడం తమకు గొప్ప విజయమని భావిస్తూ సంబరాలు నిర్వహిస్తున్నాయి. ఈ ఫలితంతో రాష్ట్రంలో తమ పార్టీకి బలమైన స్థానం ఏర్పడిందని వారు విశ్వసిస్తున్నారు. మొత్తానికి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో స్టాలిన్ ఓటమి రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా నిలిచింది. ప్రజల తీర్పు ఎలా ఉంటుందో ఎవరూ ముందుగా అంచనా వేయలేమని మరోసారి ఈ ఫలితాలు రుజువు చేశాయి. ఇకపై రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విభజన రాజకీయాలకు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

ఓడిపోవడం ప్రజల అసంతృప్తికి సంకేతమని అన్నారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకునే రాజకీయాలకు ఇది గట్టి సమాధానమని వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ ఇలాంటి రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించిన ఆయన, ఉత్తరాది-దక్షిణాది అంటూ విభజన సృష్టించే ప్రయత్నాలు ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఈ విధమైన రాజకీయాలు దీర్ఘకాలంలో నష్టమే తప్ప లాభం ఉండదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులపై మాట్లాడిన బండి సంజయ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఏర్పడతాయని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనతోనే ప్రజల మద్దతు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో ఇటీవల జరిగిన కాల్పుల ఘటనపై బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను ఆసుపత్రిలో పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. డఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే కొందరు ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తూ విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. ఇలాంటి విషాద ఘటనల సమయంలో రాజకీయాలకంటే మానవత్వం ముందుండాలని సూచించారు. దుకాణ యాజమాన్యంతో కూడా మాట్లాడినట్లు బండి సంజయ్ తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావాలని యాజమాన్యాన్ని కోరినట్టు చెప్పారు. సమాజం మొత్తం ఇలాంటి సందర్భాల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. కాల్పుల ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్ట వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని, ప్రజల భద్రతపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మొత్తంగా, రాజకీయాలపై ఘాటు విమర్శలు చేస్తూనే, సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒకవైపు ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేస్తూ, మరోవైపు బాధితులకు మద్దతు ప్రకటించడం ద్వారా ఆయన రాజకీయ, సామాజిక అంశాలను సమతూకంగా ప్రస్తావించారు.బ రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు, కేంద్ర నాయకత్వంపై పెరుగుతున్న విశ్వాసం, అలాగే భద్రతా అంశాలపై ఉన్న ఆందోళనలు——all కలిసి ఈ వ్యాఖ్యలకు మరింత ప్రాముఖ్యత తీసుకువచ్చాయి. రాబోయే రోజుల్లో ఈ అంశాలపై రాజకీయ చర్చ మరింత ముదిరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బెంగాల్‌లో బీజేపీ జయఖేతనం

పశ్చిమ బెంగాల్ వెలుతురు మే 04:

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది. దాదాపు 15 ఏళ్లుగా ఎలాంటి సవాళ్లు ఎదుర్కోకుండా అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ నాయకత్వంలోని టీఎంసీకి ఈసారి గట్టి దెబ్బ తగిలింది. ఎన్నో ఎన్నికల్లో అడ్డుకట్ట వేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ ఈసారి మాత్రం వ్యూహాత్మకంగా ముందుకు సాగి బెంగాల్ కోటను ఛేదించింది. దీదీ అప్రతిహత యాత్రకు ముగింపు పలుకుతూ కమలనాథులు చారిత్రక విజయాన్ని నమోదు చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆశలు తారుమారయ్యాయి. ఆ ఎన్నికల్లో మమతా బెనర్జీ సత్తా చాటుతూ ఘన విజయం సాధించగా, బీజేపీ అనేక స్థానాలను స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. ముఖ్యంగా 10 వేల లోపు ఓట్ల తేడాతో దాదాపు 40 స్థానాలు, 5 వేల లోపు తేడాతో మరో 20 స్థానాలు చేజారడం పార్టీకి గుణపాఠమైంది. ఈ అనుభవం తర్వాత బెంగాల్ రాజకీయ సమీకరణాన్ని అర్థం చేసుకున్న కమలనాథులు పూర్తిగా వ్యూహాన్ని మార్చుకున్నారు. ఈ మార్పులో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల్లో సునీల్ భన్సల్ ఒకరు. ఆయనను రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమించి పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించారు. టికెట్ల కేటాయింపులో గతంలోలా ప్రముఖులు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్ర స్థాయి నాయకత్వానికి పెద్దపీట వేశారు. ప్రతి బూత్‌లో కనీసం 300 ఓట్లు సమీకరించగల సామర్థ్యం ఉన్న వారికే టికెట్లు ఇవ్వడం ద్వారా బలమైన కేడర్‌ను నిర్మించారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా నిలిచిన అంశం బూత్ స్థాయి మేనేజ్‌మెంట్. అమిత్ షా ప్రత్యక్ష పర్యవేక్షణలో 'పన్నా ప్రముఖ్' వ్యవస్థను విస్తృతంగా అమలు చేశారు. ప్రతి కార్యకర్త 10 నుంచి 15 కుటుంబాలతో సంబంధాలు పెంచుకుని కనీసం 30 నుంచి 60 ఓటర్లను పోలింగ్‌కు తీసుకురావడంపై దృష్టి పెట్టారు. పోలింగ్ కేంద్రాలను బలమైనవి, మధ్యస్థాయి, బలహీనమైనవి అని వర్గీకరించి ప్రత్యేక వ్యూహాలు అమలు చేశారు. ఇంకా బీజేపీ ఎన్నికల నిర్వహణలో చూపిన పట్టుదల స్పష్టంగా కనిపించింది. రాష్ట్రంలోని 152కు పైగా నియోజకవర్గాల్లోని దాదాపు 44 వేల పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించారు. పన్నా ప్రముఖ్ వ్యవస్థను సునీల్ భన్సల్ పర్యవేక్షించగా, బూత్ స్థాయి సమన్వయాన్ని భూపేంద్ర యాదవ్ నిర్వహించారు. ఈ సమన్వయం వల్లే రాష్ట్రంలో సుమారు 92 శాతం పోలింగ్ నమోదైందని అంచనా. ప్రచారంలో కూడా బీజేపీ వ్యూహం గణనీయంగా మారింది. గత ఎన్నికల్లో నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకోవడం ప్రతికూలంగా మారడంతో, ఈసారి స్థానిక ఎమ్మెల్యేల పనితీరును ఎత్తిచూపింది. దాదాపు 220 నియోజకవర్గాల్లో టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జ్ షీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లింది. అవినీతి, అభివృద్ధి లోపం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అదేవిధంగా 10 వేల కిలోమీటర్లకు పైగా 'పరివర్తన్ యాత్ర' చేపట్టి గ్రామీణ స్థాయిలో పార్టీ ప్రభావాన్ని పెంచింది. దీని ఫలితంగా టీఎంసీ కూడా తమ అభ్యర్థుల్లో పెద్ద ఎత్తున మార్పులు చేయాల్సి వచ్చింది.

## ఫలించిన హిమంత వ్యూహం

అస్సాం వెలుతురు మే 04:

అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ విజయానికి ప్రధాన కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాజకీయ వ్యూహాలు, పరిపాలనలో దృఢత్వం, క్షేత్రస్థాయి పట్టుతో ఆయన పార్టీని విజయపథంలో నడిపించినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అస్సాంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రిగా, ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా పలు చర్యలు చేపట్టారు. నివాసం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక రంగాల్లో పథకాలను అమలు చేసి ప్రజలలో విశ్వాసాన్ని పెంచుకున్నారు. ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో ప్రజలు ఆయనను తమ కుటుంబ సభ్యుడిలా భావిస్తూ 'మామ'గా సంబోధించడం ఆయనకు ఉన్న ప్రజాదరణను ప్రతిబింబిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కూడా హిమంత శర్మ ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్రానికి అవసరమైన నిధులను సమర్థంగా తెచ్చుకొని వాటిని వేగంగా వినియోగించారు. టాటా సెమీకండక్టర్ కర్మాగారం ఏర్పాటు, బ్రహ్మపుత్ర నదిపై కుమార్ భాస్కర్ వర్మ సేతు నిర్మాణం, నది అడుగున టన్నెల్ పనులు, కజిరంగా ఎలివేటెడ్ కారిడార్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ్డాయి. రాజకీయ వ్యూహకర్తగా కూడా హిమంత బిశ్వ శర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన తర్వాత ఆయన రాష్ట్ర రాజకీయ సమీకరణాలను సమగ్రంగా విశ్లేషించారు. అసోం గణపరిషత్, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ వంటి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని విభిన్న వర్గాల మద్దతును సమీకరించారు. ఈ విధంగా కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను ఏకతాటిపైకి తెచ్చారు. రాష్ట్రంలో హిందూ ఓట్ల ఏకీకరణలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. ఆదివాసీ సంస్కృతికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం, అటవీ భూముల పరిరక్షణ, వరద నివారణ చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఆయనకు ఆదరణను తెచ్చాయి. అదనంగా దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన అయోధ్య రామాలయ నిర్మాణం, యూనిఫాం సివిల్ కోడ్ వంటి అంశాలను ప్రచారంలో వినియోగించారు. అస్సాంలో చొరబాట్ల సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోంది. ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు స్థానిక ప్రజల్లో ఆందోళనకు కారణమయ్యాయి. ఈ అంశాన్ని హిమంత శర్మ ప్రధాన ఎజెండాగా మలిచారు. అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, స్థానికుల భూములను రక్షిస్తామని హామీ ఇచ్చారు. జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ) అమలు, అస్సామీ గుర్తింపును కాపాడే చర్యలు ప్రజలను ఆకర్షించాయి. విభిన్న వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో కూడా హిమంత కీలక పాత్ర పోషించారు. ఆదివాసీలు, తేయాకు తోటల కార్మికులు, పట్టణ ఓటర్లు వంటి వర్గాల మధ్య సమన్వయం సాధించారు. భాజపా పాలన వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ బలహీనత కూడా బీజేపీ విజయానికి దోహదపడింది. తరుణ్ గొగోయ్ నాయకత్వంలో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. అభివృద్ధి లోపం, అవినీతి ఆరోపణలు, చొరబాట్ల నియంత్రణలో వైఫల్యం వంటి అంశాలను బీజేపీ బలంగా ఎత్తిచూపింది. ఈ పరిస్థితిని హిమంత శర్మ సమర్థంగా వినియోగించుకున్నారు. ప్రచారంలో కూడా హిమంత బిశ్వ శర్మ చురుకైన పాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టారు. 2021 నుంచి ఆయన అస్సాంలో బీజేపీకి ప్రధాన బలంగా నిలుస్తున్నారు. అదనంగా నరేంద్ర మోదీ ప్రచారం కూడా పార్టీకి మరింత ఊపునిచ్చింది. అస్సామీ ప్రజల అస్తిత్వ పోరాటం కూడా ఈ ఎన్నికల్లో కీలక అంశంగా మారింది.

# యూడీఎఫ్ విజయం వెనుక రేవంత్ రెడ్డి పాత్ర

- **తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు మే 4:



అంతరాలు లేని సమాజం కోసం మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తల్లి దండ్రులను పట్టించుకోని కుమారుల వేతనాల నుండి పది శాతం తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తామని చెప్పడం ప్రభుత్వం మానవీయ కోణంలో ఒక భాగం అని అన్నారు.

రాజకీయాలకతీతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నాయని ప్రజా సంక్షేమ పథకాలపై అర్హులైన వారికి అవగాహన లేదని సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల అమలుపై ఎప్పటికప్పుడు అధికారులు అవగాహన కల్పించడంతో ఫలితాలు వస్తున్నాయని. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం డ్వాక్రా సంఘాలకు అందిస్తున్న రుణాలను మహిళలంతా వినియోగించుకోవాలని కోరారు.

**తెలంగాణలో సంక్షేమ పాలన**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమ పాలన నడుస్తుంటే కళ్ళు ఉండి చూడలేని కబోదులు అవాకులు చివాకులు పేలుతున్నారని నిన్న మొన్న పురుడు పోసుకున్న ఒక పార్టీ నాయకులు రేవంత్ ప్రభుత్వం హిట్లర్ ప్రభుత్వం ఇలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.

**కుట్టు మిషన్ల పంపిణీలో మరో మానవీయ కోణం**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు (మహిళలకు(బిసి) ఆర్థిక స్వయం ప్రతిపత్తిని పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుందని దీనిని మానవీయ కోణంలో చూడాలని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఆటోమేటిక్ కుట్టుమిషన్ల పంపిణీ అమలకు రంగం సిద్ధం చేస్తుందని ఈ పథకం క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 మంది మహిళలను ఎంపిక చేసి కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నామని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఈ పథకం ద్వారా ఒకటి పాయింట్ 19 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు బీసీ ఆర్థిక సహకార సంస్థ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం అంగీకరిస్తూ ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని నిర్ణయించిందని గుర్తు చేశారు ఈ పథకం అమలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అర్హత ప్రమాణాలకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని బీసీ కార్పొరేషన్ ఎండికి ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు బీసీ మహిళల జీవనోపాధి మెరుగు పరచడానికి వారికి నైపుణ్యం కలిగించేందుకు కుట్టుపనివారీగా మార్చడానికి ఈ ఆటోమేటిక్ కుట్టుమిషన్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

బలహీన వర్గాల మహిళలకు స్వయం సమృద్ధి గల పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బీసీ మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.



తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి

# మానవీయ కోణంలో ప్రజాపాలన



- **తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు మే 4:

అంతరాలు లేని సమాజం కోసం మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులను పట్టించుకోని కుమారుల వేతనాల నుండి పది శాతం తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తామని చెప్పడం ప్రభుత్వం మానవీయ కోణంలో ఒక భాగం అని అన్నారు.

రాజకీయాలకతీతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నాయని ప్రజా సంక్షేమ పథకాలపై అర్హులైన వారికి అవగాహన లేదని సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల అమలుపై ఎప్పటికప్పుడు అధికారులు అవగాహన కల్పించడంతో ఫలితాలు వస్తున్నాయని. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం డ్వాక్రా సంఘాలకు అందిస్తున్న రుణాలను మహిళలంతా వినియోగించుకోవాలని కోరారు.

**తెలంగాణలో సంక్షేమ పాలన**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమ పాలన నడుస్తుంటే కళ్ళు ఉండి చూడలేని కబోదులు అవాకులు చివాకులు పేలుతున్నారని నిన్న మొన్న పురుడు పోసుకున్న ఒక పార్టీ నాయకులు రేవంత్ ప్రభుత్వం హిట్లర్ ప్రభుత్వం ఇలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.

**కుట్టు మిషన్ల పంపిణీలో మరో మానవీయ కోణం**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు (మహిళలకు(బిసి) ఆర్థిక స్వయం ప్రతిపత్తిని పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుందని దీనిని మానవీయ కోణంలో చూడాలని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఆటోమేటిక్ కుట్టుమిషన్ల పంపిణీ అమలకు రంగం సిద్ధం చేస్తుందని ఈ పథకం క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 మంది మహిళలను ఎంపిక చేసి కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఈ పథకం ద్వారా ఒకటి పాయింట్ 19 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు బీసీ ఆర్థిక సహకార సంస్థ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం అంగీకరిస్తూ ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని నిర్ణయించిందని గుర్తు చేశారు ఈ పథకం అమలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అర్హత ప్రమాణాలకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని బీసీ కార్పొరేషన్ ఎండికి ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు బీసీ మహిళల జీవనోపాధి మెరుగుపరచడానికి వారికి నైపుణ్యం కలిగించేందుకు కుట్టుపనివారీగా మార్చడానికి ఈ ఆటోమేటిక్ కుట్టుమిషన్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

బలహీన వర్గాల మహిళలకు స్వయం సమృద్ధి గల పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బీసీ మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణకు పూర్తి సహకారం అందిస్తాం



- **సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ కార్యదర్శి, సుధాంశ్ పంత్**
- **పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను కేంద్ర కార్యదర్శికి వివరించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు భేష్ అంటూ కితాబు.**

హైదరాబాద్ వెలుతురు మే 04:

కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ కార్యదర్శి సుధాంశ్ పంత్ ఐఏఎస్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి, బీసీ సంక్షేమం (OBCs/EBCs/DNTs), దివ్యాంగుల సంక్షేమం, ట్రాన్స్‌జెండర్ సంక్షేమం వంటి రంగాల్లో అమలు చేస్తున్న పలు పథకాలు, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

అంతకు ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో అమలవుతున్న ఎస్సీ అభివృద్ధి, దివ్యాంగుల సాధికారత, ట్రాన్స్‌జెండర్ సంక్షేమం, వృద్ధుల సంరక్షణ వంటి పథకాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, వృద్ధుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందని తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు కేంద్రం పూర్తిసహకారం అందించాలని మంత్రి కోరగా, సుధాంశ్ పంత్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రం ప్రతిపాదించే ప్రతి వినూత్న పథకానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

తదనంతరం మసాబ్ ట్యాంక్‌లోని డే కేర్ సెంటర్, ఓల్డ్ ఏజ్ హోమ్, డీఅడిక్షన్ కేంద్రాలను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు.

వృద్ధుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు, డే కేర్ సెంటర్ల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే కేంద్రం నుంచి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ల కోసం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.

దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న సమగ్ర సంక్షేమ పథకాలు, ఆధునిక సదుపాయాల కల్పనను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తల్లిదండ్రుల సంరక్షణ చట్టం అమలుతో వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం పెరిగిందని, ఇది దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతోందని పేర్కొన్నారు.


**ఈ సందర్భంగా మంత్రి వెల్లడించిన ముఖ్యాంశాలు:**

- నగరాల్లో, ముఖ్యంగా హైదరాబాద్‌లో డీఅడిక్షన్ కేంద్రాల విస్తరణ
- యువతను మత్తు పదార్థాల నుంచి దూరం చేయడానికి ప్రత్యేక చర్యలు
- మెట్రో స్టేషన్ల భద్రతలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం
- డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, శిక్షణ కార్యక్రమాలు
- ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు

ముఖ్యంగా మత్తు వ్యసన నిర్మూలనపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, హైదరాబాద్ సహా జంట నగరాల్లో ఆధునిక డీఅడిక్షన్ కేంద్రాల ద్వారా యువతకు పునరావాసం కల్పిస్తున్నామని మంత్రి వివరించారు.

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని సుధాంశ్ పంత్ ప్రశంసించారు. కేంద్రంలో రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేస్తామని మంత్రి గారికి హామీ ఇచ్చారు. సంక్షేమ రంగంలో తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న ఫలితాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని ఈ సందర్భంగా సుధాంశ్ పంత్ వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్య సాచి ఘోష్, దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్, ఎస్సీ డి డి వీసీ & ఎండీ హనుమంత్ నాయక్, డైరెక్టర్ (FAC,) శ్రీధర్, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ , TGSWREIS జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# విద్య దొరకక బలహీన వర్గాల విద్యార్థులు

## “బర్రెలు.. గొర్రెలు.. పందులను..” కాయాలా...!

ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఇటీవల జరిగిన సభలో ప్రొఫెసర్ కాసిం వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. ఆ సభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి “విద్య అనే అమ్మాయిని ప్రేమిస్తున్న నాయకుడు”గా పేర్కొనడం ఒక ప్రతీకాత్మక వ్యాఖ్యగా వినిపించినా, ఆ మాటల వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులపై ఇప్పుడు ప్రజల్లో ప్రశ్నలు మెదులుతున్నాయి.

విద్యను ప్రేమిస్తున్నామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, అదే విద్యను అందుకోవడానికి పోరాడుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో ఎందుకు ఆలస్యం చేస్తోంది? ఉన్నత విద్య ఖర్చులు పెరిగిన ఈ సమయంలో, ఫీజు రీయింబర్స్మెంట్ అనేది వేలాది కుటుంబాలకు ఆశాకిరణం. అది కేవలం ఒక పథకం కాదు, సామాజిక సమానత్వానికి ఒక వంతెన.

ప్రభుత్వం మాటల్లో విద్యపై ప్రేమ కనిపిస్తుంటే, ఆచరణలో మాత్రం ఆ ప్రేమ ఫలాలు అందరికీ చేరుతున్నాయా అనే సందేహం తలెత్తుతోంది. ముఖ్యంగా గ్రామీణ, పేద కుటుంబాల విద్యార్థులు తమ చదువులు కొనసాగించడానికి ఈ పథకంపై ఆధారపడుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం అవడం వల్ల వారు అప్పులు చేయాల్సిన పరిస్థితి లేదా చదువు మానేయాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో, “విద్యను ప్రేమించే నాయకత్వం” అన్న మాట నిజంగా అర్థవంతమవ్వాలంటే, ఆ ప్రేమ అందరికీ సమానంగా చేరాలి. లేకపోతే అది కేవలం వేదికలపైనే వినిపించే అలంకారప్రాయమైన పదబంధంగా మిగిలిపోతుంది. తెలంగాణ ప్రజలు ఇప్పుడు అడుగుతున్న ప్రశ్న సూటిగా ఉంది. విద్యపై ప్రేమ ఉంటే, ఆ ప్రేమకు ఆధారం అయిన పథకాలు ఎందుకు సక్రమంగా అమలు కావడం లేదు?

అన్న ప్రశ్న సాధారణ రాజకీయ విమర్శ కాదు,ఇది సమాజం తన భవిష్యత్తుపై వేసుకున్న అద్దం. ఒక తరానికి విద్య దూరమైతే, అది ఒక్కో వ్యక్తి నష్టమే కాదు, సమాజం మొత్తానికి తిరుగులేని వెనుకడుగు. ఈ నేపథ్యంలో అణగారిన వర్గాల విద్యార్థుల పరిస్థితి, ప్రభుత్వ విధానాల మార్పులు, వాటి ప్రభావం, అన్ని కలిపి చూస్తే, మనం ఒక కీలక మలుపు వద్ద నిలబడ్డాం.

విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మార్గం కాదు, అది సామాజిక సమానత్వానికి పునాది. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన పిల్లవాడికి విద్య అందితే, అతని జీవితమే కాదు, తరతరాల గమ్యం మారుతుంది. ఈ సత్యాన్ని గుర్తించినప్పుడే సంక్షేమ రాష్ట్రాలు విద్యను హక్కుగా చూడటం ప్రారంభించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో Y. S. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఆ దిశలో ఒక విప్లవాత్మక అడుగు. ఆ పథకం వల్ల వేల కాదు లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అందుకున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో అడుగు పెట్టి తమ జీవితాలను మార్చుకున్నారు.

ఆ పథకం యొక్క అసలు శక్తి ఏమిటంటే,“డబ్బు లేక చదువు ఆగిపోవడం” అనే అడ్డంకిని తొలగించడం. ఒక రైతు కుమారుడు, ఒక కార్మికుడి కూతురు, ఒక దళిత కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి——వారందరికీ ఒకే అవకాశాన్ని ఇవ్వడం. ఇదే సామాజిక న్యాయం యొక్క అసలు అర్థం. తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు K. చంద్రశేఖర రావు కూడా ఈ పథకాన్ని కొనసాగించడం, మరింత విస్తరించడం ద్వారా విద్యను అభివృద్ధి అజెండాలో కీలకంగా నిలబెట్టారు. విదేశీ విద్యానిధి వంటి పథకాల ద్వారా గ్లోబల్ స్థాయిలో కూడా అణగారిన వర్గాల విద్యార్థులకు అవకాశాలు కల్పించడం జరిగింది. ఈ దేశంలో ఏ ప్రధానమంత్రి గాని 29 రాష్ట్రాలలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయలేనిది ఒక కేసీఆర్ ప్రభుత్వానికే దక్కింది. అణగారిన వర్గాలను అత్యుత్తమైన చదువుల కోసం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో లేకున్నా కూడా పేదల విద్యార్థుల అభివృద్ధి సాధించాలంటే తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు భారత దేశంలో ప్రపంచంలో నెంబర్ వన్ స్థాయిగా ఉండాలని కోరిక కేసీఆర్ కు కలిగింది అనేది సత్యం.ఈ విధానాల వల్ల ఒక దశాబ్దంలోనే పెద్ద మార్పు కనిపించింది. గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రపంచ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం మొదలైంది. ఐటీ, మెడికల్, రీసెర్చ్ రంగాల్లో బడుగు వర్గాల ప్రతిభ వెలుగులోకి వచ్చింది. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పాటు.

కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, ముఖ్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో మార్పులు, బకాయిల చెల్లింపుల్లో ఆలస్యం, ఇవి అన్నీ కలిపి విద్యార్థుల్లో అనిశ్చితిని పెంచుతున్నాయి. కాలేజీలు ఫీజులు రాక ఇబ్బందులు పడుతున్నాయి; విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇరుక్కుపోతున్నారు.

ఇక్కడ ప్రధాన సమస్య “పథకం కొనసాగుతుందా లేదా?” అన్నది కాదు. “ఎలా కొనసాగుతుంది?” అన్నదే కీలకం. కాలేజీలకు నేరుగా ఫీజులు చెల్లించడం బదులు విద్యార్థులకు ఇవ్వడం వంటి మార్పులు సూత్రప్రాయంగా సరైనదే అనిపించినా, అమలు విధానం స్పష్టంగా లేకపోతే అది విద్యార్థులకే భారమవుతుంది. గడువులు లేకుండా, హామీలు మాత్రమే ఉంటే, అది నమ్మకం కంటే అనుమానానికే దారితీస్తుంది.

ఇప్పటి ప్రపంచంలో విద్య అంటే కేవలం డిగ్రీ కాదు,నైపుణ్యం. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, బయోటెక్నాలజీ వంటి రంగాలు వేగంగా ఎదుగుతున్నాయి. ఈ కోర్సులు సాధారణంగా ఖరీదైనవి. ఫీజు సాయం లేకుండా పేద విద్యార్థులు ఈ రంగాలకు దూరమవుతారు. దాంతో వారు మళ్లీ సంప్రదాయ కోర్సులకే పరిమితం కావాల్సి వస్తుంది. ఇది వ్యక్తిగత నష్టమే కాదు ,దేశానికి కూడా నష్టమే.

ఇది ఒక ప్రమాదకరమైన ట్రెండ్. ఎందుకంటే ఇది విద్యా అసమానతలను మళ్లీ పెంచుతుంది. ధనికులకు అధునాతన విద్య, పేదలకు సాధారణ విద్య అనే విభజన ఏర్పడుతుంది. దీని ప్రభావం భవిష్యత్తులో ఉద్యోగ మార్కెట్‌పై కూడా పడుతుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఏర్పడుతుంది.

ఇక మరో కీలక అంశం, గౌరవం. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక కాలేజీల వద్ద అవమానాలు ఎదుర్కోవడం, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వంటి ఘటనలు సమాజానికి తలవంచే పరిస్థితి. ఒక విద్యార్థి తన చదువును పూర్తి చేసిన తర్వాత కూడా తన సర్టిఫికెట్ కోసం తలుపులు తట్టాల్సి వస్తే——అది వ్యవస్థ వైఫల్యం.

ప్రభుత్వం చేపట్టే ప్రతి సంస్కరణకు ఒక లక్ష్యం ఉండాలి,అది ప్రజల జీవితాలను మెరుగుపరచడం. కానీ సంస్కరణలు అమలులో గందరగోళం సృష్టిస్తే, ముఖ్యంగా బలహీన వర్గాలపై భారంగా మారితే, అవి పునర్విమర్శించాల్సిందే.

ఇక్కడ విమర్శలకే పరిమితం కాకుండా ఒక నిర్మాణాత్మక దిశ అవసరం. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని మరింత పారదర్శకంగా, సమయపాలనతో అమలు చేయాలి. బకాయిల చెల్లింపులకు ఖచ్చితమైన షెడ్యూల్ ఉండాలి. కాలేజీలు, విద్యార్థులు, ఇద్దరికీ నమ్మకం కలిగే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలి.

అలాగే, కొత్త సాంకేతిక కోర్సులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పేద విద్యార్థులు కూడా AI, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో చదవడానికి అవకాశాలు కల్పించాలి. లేకపోతే “డిజిటల్ డివైడ్” మరింత పెరుగుతుంది.

ఈ మొత్తం చర్చలో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది, విద్యపై తీసుకునే నిర్ణయాలు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాల కోసం ఉండాలి. ఒక తరం చదువు కోల్పోతే, దాని ప్రభావం దశాబ్దాల పాటు ఉంటుంది.

అంతిమంగా, “బర్రెలు.. గొర్రెలు.. పందులను కాయాలా?” అన్న ప్రశ్నకు సమాధానం పాలకుల చేతుల్లోనే ఉంది. వారు తీసుకునే నిర్ణయాలు ఆ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. విద్యను హక్కుగా చూడాలా, లేక అవకాశంగా మాత్రమే చూడాలా, అదే అసలు ప్రశ్న. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాజం ఎదగాలంటే, అణగారిన వర్గాలు ఎదగాలి. వారు ఎదగాలంటే విద్య అందుబాటులో ఉండాలి. అది కేవలం పథకాల రూపంలో కాదు,నమ్మకంగా, నిరంతరంగా, సమానంగా అందాలి. అదే నిజమైన అభివృద్ధి. అనేది పాలకులు గుర్తు ఎరగాలి.



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# కాలం గతి తప్పుతోందా? ప్రకృతి మనల్ని హెచ్చరిస్తోందా?

ఒక్కసారి గతాన్ని నెమరువేసుకుంటే మార్చి నెల వచ్చిందంటే చాలు, మామిడి తోపుల నుండి వీచే పిల్లగాలిలో ఆ చిగుళ్ల వాసన, పూత గుబాళింపు మనసును పరవశింపజేసేవి. జూన్ మొదటి వారం రాగానే ఆకాశం కారుమబ్బులతో కమ్మివేసి, మట్టి వాసనను మోసుకొచ్చే తొలి చినుకులు నేలను తడిపేవి. ఇక డిసెంబర్ వచ్చిందంటే, చలి కొంగును ఒంటికి గట్టిగా చుట్టేసి వెచ్చని దుప్పటి కింద సేదతీరడం ఒక మధురానుభూతి. కానీ నేడు? ఆ దృశ్యాలన్నీ కేవలం జ్ఞాపకాలుగానే మిగిలిపోతున్నాయా? మన కళ్ల ముందే కాలం తన గమనాన్ని మార్చుకుంది. వేసవి కాలం అక్టోబర్ వరకు తిష్ట వేస్తోంది. సెప్టెంబర్‌లో కురవాల్సిన పలకరింపు వర్షాలు, ఆగస్టులోనే ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు కుంభవృష్టిగా కురిసి ఊర్లకు ఊర్లనే ముంచెత్తుతున్నాయి. చలికాలం అనేది కనుమరుగైపోతూ, కేవలం క్యాలెండర్‌కే పరిమితమవుతోంది. ఈ మార్పులు కేవలం యాదృచ్ఛికంగా జరుగుతున్నవేనా? లేక తనను హింసిస్తున్న మనిషికి భూమాత ఇస్తున్న ఆఖరి హెచ్చరికలా?శాస్త్రీయ ఆధారాలు ఏవైనా సరే, అవి నిర్మొహమాటంగా నిజాన్ని మన ముఖాన కొడతాయి. ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) మరియు నాసా (NASA) వంటి దిగ్గజ సంస్థలు విడుదల చేసిన తాజా నివేదికలు వింటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. 1920వ సంవత్సరం నుండి నేటి వరకు భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత సుమారు 1.2 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. వినడానికి ఈ సంఖ్య చాలా చిన్నదిగా అనిపించవచ్చు. ఒక్క డిగ్రీయే కదా !అని మనం తేలికగా తీసిపారేయవచ్చు. కానీ, భూమి అనే ఈ మహా జీవవ్యవస్థకు ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరగడం అంటే, మనిషి శరీరానికి 104 డిగ్రీల జ్వరం రావడంతో సమానం. ఇది భూకంపం కంటే భయంకరమైన ప్రభావాలను చూపిస్తుంది.గత వంద ఏళ్ల ప్రయాణాన్ని గమనిస్తే మనకు అసలు ప్రమాదం అర్థమవుతుంది. 1920-1950 ఉష్ణోగ్రత మార్పు చాలా నెమ్మదిగా +0.1$^0$C నుండి +0.2$^0$C మధ్య మాత్రమే ఉండేది. ప్రకృతి తనను తాను సర్దుబాటు చేసుకోగలిగే స్థితిలో ఉంది.1950-1980 పారిశ్రామిక విప్లవం ఊపందుకోవడం, భారీ ఫ్యాక్టరీలు వెలవడంతో పెరుగుదల +0.3$^0$C కి చేరింది.1980-2000 కేవలం ఇరవై ఏళ్లలోనే మరో +0.4$^0$C జోడించబడింది. ఇదే అసలైన ప్రమాదఘంటికలు మోగిన దశ.2000-2020 ఈ కాలంలో ప్రతి దశాబ్దం మునుపటి దశాబ్దం కంటే వేడిగా నమోదైంది. ముఖ్యంగా 2010-2020 దశాబ్దం మానవ చరిత్రలోనే అత్యంత ఉష్ణోగ్రత కలిగిన కాలంగా రికార్డు సృష్టించింది.2023-2024 ఇక 2023 సంవత్సరం గురించి ఎంత చెప్పినా తక్కువే. పారిశ్రామిక పూర్వ స్థాయి కంటే ఏకంగా 1.45$^0$C అధిక ఉష్ణోగ్రతతో, చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా ఇది నిలిచిపోయింది.మన తెలుగు రాష్ట్రాల పరిస్థితి చూస్తే మరింత ఆందోళన కలిగిస్తోంది. భారత వాతావరణ శాఖ (IMD) గణాంకాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో గత 30 ఏళ్లలో వేసవి ఉష్ణోగ్రతలు సగటున 1.8 నుండి 2.2C మేర పెరిగాయి. హైదరాబాద్, నల్లగొండ, కర్నూలు వంటి నగరాల్లో మే నెలలో 46-48$^0$C ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. ఒకప్పుడు ఇవి ఎడారి దేశాల్లో మాత్రమే వినిపించే అంకెలు!మన పెద్దలు కార్తె వర్షాల ను నమ్ముకుని వ్యవసాయం చేసేవారు. మృగశిర కార్తె వచ్చిందంటే వర్షం గ్యారెంటీ అనే నమ్మకం ఉండేది. కానీ నేడు ఆ పదాలన్నీ పంచాంగాల్లోని అక్షరాలుగా మారిపోయాయి. వాతావరణం తన సహజ సిద్ధమైన క్రమాన్ని కోల్పోయింది. దీనికి ప్రధాన కారణం "గ్లోబల్ వార్మింగ్". భూమి వేడెక్కడం వల్ల సముద్ర ఉపరితలంలోని నీరు అత్యధికంగా ఆవిరై పైకి వెళ్తోంది. గాలిలో తేమ శాతం విపరీతంగా పెరగడం వల్ల, అది మేఘాలుగా మారి ఒకేచోట కుప్పలా పేరుకుపోతోంది. ఫలితంగా కొద్ది సమయంలోనే ఊహించని రీతిలో వర్షం కురుస్తోంది. దీన్నే మనం "క్లౌడ్‌బర్స్ట్" లేదా కుంభవృష్టి అంటున్నాము. 2020లో హైదరాబాద్ మహానగరంలో సంభవించిన జలప్రళయం మనకు ఇంకా గుర్తుండే ఉంటుంది. అలాగే 2023లో ఆంధ్ర తీరాన్ని అతలాకుతలం చేసిన సైక్లోన్ మిధిలి మనల్ని హెచ్చరిస్తూనే ఉంది. ఒకవైపు వర్షాలు లేక కరువు రావడం, మరోవైపు వర్షం వస్తే సర్వం తుడిచిపెట్టుకుపోవడం ఈ రెండు విపరీత ధోరణులు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలు.భారతదేశానికి వ్యవసాయమే వెన్నెముక. మన తెలుగు రాష్ట్రాల్లో సగానికి పైగా జనాభా మట్టిని నమ్ముకునే జీవిస్తున్నారు. కానీ మారుతున్న కాలం రైతును పీడకలలా వెంటాడుతోంది. రైతు ఆకాశం వైపు చూసి వానను అంచనా వేసే రోజులు పోయాయి. ఇప్పుడు విత్తనం నాటే సమయానికి వర్షం వస్తుందో రాదో తెలియని అనిశ్చితి నెలకొంది.

ప్రధానంగా మూడు మార్పులు వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నాయి. అకాల వర్షాలు మార్చి-ఏప్రిల్ నెలల్లో అకస్మాత్తుగా పడే వర్షాల వల్ల చేతికి వచ్చిన రబీ పంట నేలపాలవుతోంది.రుతుపవనాల గతి తప్పడం జూన్ తొలి వారంలో రావాల్సిన నైరుతి రుతుపవనాలు జూలై నెలాఖరు వరకు రాకపోవడం, తీరా వచ్చాక ఒకేసారి కుంభవృష్టి కురవడం వల్ల వరి సాగుకు తీవ్ర నష్టం జరుగుతోంది.తగ్గుతున్న చలికాలం గోధుమ, మినుము వంటి పంటలకు నిర్దిష్టమైన చలి అవసరం. కానీ చలికాలం కాలపరిమితి తగ్గిపోవడం వల్ల దిగుబడి దారుణంగా పడిపోతోంది. ఐపీసీసీ నివేదిక ప్రకారం, ఈ శతాబ్దం మధ్య నాటికి దక్షిణ భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత 25-40 శాతం తగ్గే ప్రమాదం ఉంది. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో ఆహార సంక్షోభానికి ఇది ఒక సంకేతం. ఇది మనందరినీ ఆలోచింపజేయాల్సిన ప్రశ్న.



2015 పారిస్ ఒప్పందంలో ప్రపంచ దేశాలన్నీ కలిసి భూమి ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5$^0$C వద్ద కట్టడి చేయాలని నిర్ణయించుకున్నాయి. ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు, మనిషి మనుగడకు గీసిన లక్ష్మణ రేఖ. ఈ రేఖను దాటితే ఏం జరుగుతోందో చూద్దాం ,భూమి ఉష్ణోగ్రత పెరగడం అంటే అది కేవలం ఒక సంఖ్యలో మార్పు కాదు, అది భూగ్రహంపై జీవజాలం ఉనికికే ముప్పు తెచ్చే ఒక వినాశకర పరిణామం. ఒకవేళ భూమి సగటు ఉష్ణోగ్రత పారిశ్రామిక పూర్వ స్థాయి కంటే +1.5$^0$C పెరిగితే, సముద్ర గర్భంలోని అద్భుతమైన పగడపు దిబ్బలు 90 శాతం వరకు నాశనమైపోతాయి మరియు ఆర్కిటిక్ మంచు వేగంగా కరిగి సముద్ర మట్టాలు పెరగడం మొదలవుతుంది. ఇదే పెరుగుదల +2.0$^0$C కి చేరితే, సముద్రాలు ఉప్పొంగి కోటి మందికి పైగా తీర ప్రాంత నివాసితులు తమ నివాసాలను కోల్పోయి నిరాశ్రయులవుతారు. పరిస్థితి చేజారి +3.0$^0$C కి చేరుకుంటే, అడవుల్లో కార్చిచ్చులు మూడు రెట్లు పెరిగి పర్యావరణాన్ని దహించివేస్తాయి; నదులు అడుగంటిపోవడంతో సుమారు 20 కోట్ల మంది జనాభా గుక్కెడు నీటి కోసం అల్లాడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇక +4.0$^0$C వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా మారుతుంది .భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత దేశాల్లో సాగునీరు లభించక సాగు అసాధ్యమవుతుంది, ఫలితంగా ఆహారం కోసం వందల కోట్ల మంది జనాభా మహా వలసలు పట్టాల్సి వస్తుంది. ఒకవేళ ఉష్ణోగ్రత +5.0$^0$C దాటితే, భూమిపై ఉన్న సామూహిక జీవజాలం తుడిచిపెట్టుకుపోయి, మనం గర్వంగా చెప్పుకునే మానవ నాగరికత అంతానికి అది ఆరంభమవుతుంది. ఈ హెచ్చరికలు మనల్ని భయపెట్టడానికి కాదు, మేల్కొలిపి మనగడను కాపాడుకోవడానికి ప్రకృతి ఇస్తున్న ఆఖరి అవకాశం.ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే, 2100 నాటికి భూమి ఉష్ణోగ్రత +3$^0$C కి చేరుకుంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంటే మన పిల్లలు, మనవళ్ళు నివసించడానికి ఒక నిప్పుల కొలిమిని మనం వారసత్వంగా ఇవ్వబోతున్నాం.సమస్య అల్లంత ఎత్తున కనిపిస్తున్నా, దాన్ని ఎదుర్కొనే శక్తి ఇంకా మన చేతుల్లోనే ఉంది. ప్రతి చిన్న మార్పు ఒక పెద్ద విప్లవానికి దారి తీస్తుంది.మీ ఇంటి ఆవరణలో లేదా ఖాళీ స్థలంలో కనీసం రెండు చెట్లు నాటండి. ఒక చెట్టు సంవత్సరానికి సుమారు 21 కిలోల కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుంటుంది. అనవసరంగా వాహనాలను వాడటం తగ్గించండి. సాధ్యమైనంత వరకు నడక, సైకిల్ లేదా ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించండి. వేసవిలో ఏసీని 24$^0$C వద్ద సెట్ చేయడం వల్ల విద్యుత్ వినియోగం 20% తగ్గుతుంది. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించండి.సౌర విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించాలి. అదృష్టవశాత్తూ మన తెలుగు రాష్ట్రాలు సోలార్ రంగంలో ముందంజలో ఉన్నాయి. దీన్ని మరింత విస్తరించాలి. ప్రతి చుక్కను ఒడిసిపడదాం అనే నినాదంతో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ గుంతలను తప్పనిసరి చేసుకోవాలి. నగరాల్లో కాంక్రీట్ అడవుల మధ్య గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేయాలి.

వసుధైవ కుటుంబకం అనేది మన జీవన తత్వం. భూమి అంటే కేవలం మట్టి కాదు, అది మన కుటుంబం. మనం చేసే ప్రతి చిన్న పొరపాటు ఈ కుటుంబానికి తీరని హాని కలిగిస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో గోదావరి, కృష్ణా వంటి జీవనదుల ప్రవాహం తగ్గిపోయి ఎడారిని తలపిస్తాయి. విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు వంటి తీర నగరాలు సముద్ర గర్భంలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉంది.ఇది మిమ్మల్ని భయపెట్టాలని చెబుతున్న మాటలు కావు, మనం మేల్కోవాలని హెచ్చరిస్తున్న చేదు నిజాలు. మీరు నాటే ప్రతి చెట్టు, ఆదా చేసే ప్రతి నీటి బొట్టు భూమి మనుగడకు వేసే ఓటు. మీ పిల్లల భవిష్యత్తు కోసం మీరు చేసే పోరాటం. ప్రకృతిని ప్రేమిద్దాం, భూమిని రక్షించుకుందాం. ఎందుకంటే, మనకు మరో భూమి లేదు!ప్రశ్న ఒక్కటే మనం ఎప్పుడు మారుతాం? సమయం మించిపోకముందే మేల్కొందాం!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## కేటీఆర్ సమక్షంలో గుబ్బల లక్ష్మీనారాయణ పుట్టిన రోజు వేడుకలు



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 04:

130 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మి నారాయణ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద గౌడ్, ఎంఎల్ సి శంభీపూర్ రాజు సమక్షంలో BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేటిఆర్ శాలువా కప్పి గుబ్బల లక్ష్మి నారాయణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేశ్ యాదవ్, వేణు యాదవ్, మక్షుద్ భాయ్, కోలా శ్రీకాంత్ మరియు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శంకరపల్లిలో నూతన ఎం.ఈ.ఓ రవీందర్ రావుకు ఘన స్వాగతం

- **విద్యాభివృద్ధికి కట్టుబాటు**

శంకర్ పల్లి వెలుతురు మే 4:

శంకర్ పల్లి మండలంలో నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ రవీందర్ రావు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ఘన స్వాగత సత్కారం నిర్వహించారు. గత 11 సంవత్సరాలుగా ఎం.ఈ.ఓగా సేవలందించిన శ్రీ అక్బర్ గారు ఏప్రిల్ 30, 2026న పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, రవీందర్ రావు గారికి ఉన్న అనుభవం, పారదర్శకత, పక్షపాతం లేని వైఖరి విద్యావ్యవస్థలో ఉన్న సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని కోరుతూ, యూనియన్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం రవీందర్ రావు గారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సహకారంతో మండల విద్యావ్యవస్థను మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో మండల వనరుల విద్యాకేంద్రం భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇక విధి నిర్లక్ష్యం కారణంగా తొలగించబడిన ఎమర్సీ సిబ్బంది అంశంపై తపస్ ప్రధాన కార్యదర్శి బసవరాజు గారు స్పందిస్తూ, తక్కువ వేతనాలతో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న సి ఆర్ పి లు, ఎమ్ ఐ ఎస్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను గుర్తించాలని కోరారు. మానవతా దృక్పథంతో వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎం.ఈ.ఓను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ నాయకులు, జిల్లా అధ్యక్షుడు సురదీర్, అలాగే శ్రీను, కృష్ణ, హరిశంకర్, జంగయ్య, లక్ష్మణ్, దూత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఇబ్రహీంపట్నం కేంద్రంలో శ్రీ శ్రీ మల్లిఖార్జునస్వామి వారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- **ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసిన**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం వెలుతురు మే 04:

ఇబ్రహీంపట్నం కేంద్రంలోని యాదవ సోదరుల కులదైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మ హోత్సవాల సందర్భంగా యాదవ సోదరుల ఆహ్వానం మేరకు కల్యాణమహోత్సవనికి ముఖ్య అతిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారు హాజరయ్యారు భక్తులతో కలిసి ప్ర త్యే క పూజల్లోపాల్గొన్నారు ఇబ్రహీంపట్నంప్రాంత ప్రజల సుఖశాంతులు ఆయురారోగ్యాలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా అర్చన చేశారు చేశారు ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యాదవ సోదరుల ఐక్యత సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి కల్యాణమహోత్సవా లు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉం డాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రా మ పెద్దలు భక్తులు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాయపోల్ గ్రామంలో మరణించిన రైతు గౌరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

- **ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం వెలుతురు 04:

ఇబ్రహీంపట్నం ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇ బ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదే శించారు మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని రైతులు ధాన్యం కుప్పల వద్ద వేచి ఉండ కుండా ఉదయం వేళల్లోనేతూకం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఇబ్రహీంప ట్నం మండలం రాయపోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రంవద్ద వడ్డదెబ్బకు గురై రైతు గౌరయ్య చని పోయిన ఘటనపై ఎమ్మెల్యే ఆరాతీశారు కుటుంబసభ్యులను ఓదార్చిన మల్ రెడ్డి దండుమైలా రం సహకార కేంద్రంనుంచి రూ50వేల తక్షణఆర్థికసాయాన్ని అందజేశారు ప్రభుత్వం నుంచి పరి హారం అందించి గౌరయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని మల్ రెడ్డి భరోసానిచ్చారు కొనుగో లు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే టెంట్లు చ లివేంద్రాలు ఏర్పాటు చేయాలని చె ప్పారుఅవసరమైన మేర సంచులు తూకం.తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచి వీలైనంత త్వరగా పంపించాలని చెప్పారు రైతుల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు ఈకార్యక్ర మంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు

# ప్రజావాణికి (89) ఫిర్యాదులు

- **ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
- **అధికారులకు ఆదేశించిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చంద్రారెడ్డి**



ఇబ్రహీంపట్నం వెలుతురు మే 04:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలోసోమవారం సమీకృ త జిల్లాకార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ మస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ.శాఖ24ఇతర శాఖ లు 65మొత్తం89 దరఖస్తులు అందాయి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కి రణ్మయి మాట్లాడుతూ ఈనెల 4వతేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజ యవంతంగా నిర్వహించాలని రైతు లకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతిపథకాన్ని వివరించాలని సం బంధిత అధికారులకు సూచించారు అదే విధంగా.జనాభా గణన2027కార్యక్రమం ప్రారంభం కా నున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతిఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారియొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in)వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈస్వీ య గణన కార్యక్రమంమే 10వరకు జరుగుతుందని ప్రతిఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారాతమ వివరాలను నమోదు చేయాలని అన్నారు.స్వీయ గణనలో గుర్తించ బడిన ఉద్యోగు లు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సూపరింటెం డెంట్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎంఈఓపై ఆరోపణలు పక్కనబెట్టి సిబ్బందిపై చర్యలు

- **ఆర్జేడీ సోమిరెడ్డి నిర్ణయంపై తీవ్ర విమర్శలు**
- **అసలు బాధ్యులపై చర్యలేదని పిడిఎస్‌యు ఆగ్రహం**
- **సస్పెన్షన్లు ఎత్తివేయాలని డిమాండ్**



శంకర్ పల్లి వెలుతురు, మే 04:

శంకర్ పల్లి విద్యాశాఖలో జరిగిన తాజా పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. శంకర్‌పల్లి మండల ఎంఈఓ కార్యాలయంలో చోటుచేసుకున్న ఘటనపై రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) సోమిరెడ్డి తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఇన్‌చార్జ్ ఎంఈఓ అక్బర్‌పై చర్యలు తీసుకోకుండా, కేవలం సిబ్బందిపై సస్పెన్షన్ విధించడం పట్ల పలు వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ, అసలు బాధ్యుడైన ఎంఈఓపై విచారణ జరపకుండా చిన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఒకరోజు కార్యాలయం మూసివేయబడిన ఘటనకు పూర్తి బాధ్యత సిబ్బందిపై మోపడం సరైన విధానం కాదన్నారు. అంతేకాకుండా, ఎంఈఓ కార్యాలయంలో పనిచేసిన అటెండర్ రేఖకు ఆరు నెలల వేతనం చెల్లించకపోవడం, పీఎం శ్రీ నిధులు మరియు పాఠశాల గ్రాంట్ల వినియోగంపై కూడా అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్బర్‌పై సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిలిపివేసి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, ఎంఆర్‌సి సిబ్బంది అయిన డేటా ఎంట్రీ ఆపరేటర్ లక్ష్మి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీహరి పై తీసుకున్న సస్పెన్షన్ చర్యలు దురదృష్టకరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. వీరు తమ విధులతో పాటు అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ, సంవత్సరాలుగా విద్యావ్యవస్థను ముందుకు నడిపించారని గుర్తుచేశారు. కార్యాలయం తాళం వేసి ఉండటానికి ఉన్న పరిస్థితులను సమగ్రంగా విచారించకుండా తీసుకున్న చర్యలు విద్యాశాఖ ప్రతిష్ఠకు మాయని మచ్చగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు ఎత్తివేసి, నిజమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ వర్గాలు మరియు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన .ఎం.సి కమిషనర్ సృజనా, ఐఏఎస్.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 04:

సోమవారం సి.ఎం.సి కమిషనర్ సృజనా, ఐఏఎస్ కొంపల్లి సర్కిల్-56 పరిధిని సందర్శించారు.ఈ సందర్భంగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (RWA) అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులతో సమావేశం నిర్వహించి, వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదనంతరం దూలపల్లి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్, అక్కడ పేరుకుపోయిన చెత్తను ఒక వారం లోపల పూర్తిగా తొలగించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య, Dy.EE(SWM) ఎం. తిరుపతి, Dy.EE (Maintenance) డి. విరాట్ రాజ్‌కుమార్, ACP జి. వాణి, AEE (SWM) కృప , ప్రజలు మరియు కొంపల్లి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.పరిసరాల పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పేర్కొన్నారు.

## సాయిలు ను సన్మానించిన సిపిఐ నాయకులు




కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 04:

ఆదివారం రోజున జగతగిరిగుట్ట, రోడ మేస్త్రి డివిజన్ లెనిన్ నగర్ బస్తి ఎన్నికల్లో సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ సాయిలు 40 ఓట్లతో గెలవడం గర్వకారణమని, ఈ సందర్భంగా సాయిలు ను సిపిఐ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు,కోశాధికారి సదానంద్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,సిపిఐ నాయకులు సహదేవ్ రెడ్డి, వెంకటేష్,ఇమామ్,సామెల్,రవి,రాములు స్థానికులు శ్రీనివాస్,రవి,సుంకిరెడ్డి తదితరులు సన్మానించారు.

బస్తి అభివృధి కొరకు నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకోవాలని కోరడం జరిగింది.సిపిఐ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని, బస్తి సమస్యల కోసం సిపిఐ నాయకత్వం సంపూర్ణ మద్దత్తు ఉంటుందని అన్నారు.

## ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మే 04:

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారుడికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను సోమవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సిఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి డి. పోచంపల్లికి చెందిన ఆరపల్లి నవీన్ రెడ్డి తండ్రి ఏ. సత్య నారాయణ రెడ్డి రూ.2,20,000/ ( రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) మంజూరు కాగా ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అభివృద్ధి కోసం వెంకటేశ్వర్లు అహర్నిశలు కృషి- - - జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మే 4 వెలుతురు:

మేడ్చల్ జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా సేవలందించి పదవీ విరమణ పొందిన బిజ్జ వెంకటేశ్వర్లు ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం అల్విన్ కాలనీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ పద్మశాలి సంఘం సలహాదారుడి గా కూడా సేవలందిస్తున్న వెంకటేశ్వర్లు తన పదవీకాలంలో బీసీ వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసినట్లు ప్రశంసించారు. ముఖ్యంగా బీసీ విద్యార్థులు, యువతకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు తన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ బీసీ సమాజానికి సేవలందించారు. అలాంటి వ్యక్తిని గౌరవించడం మనందరికీ గర్వకారణం" అని అన్నారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర్లు ని అభినందించారు.

# 2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి





- **రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా వెలుతురు మే 04:

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడా యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి

ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రదేశాలలో ఉండేలా చూడడంతో పాటు గాలి తీవ్రతకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వాతావరణ శాఖ అధికారులు వర్ష సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసి అప్రమత్తమయ్యేలా కృషి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలలో జాప్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో హమాలీలు, వాహనాల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తను పరిధిలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించాలని, మే మాసాంతానికి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి సుధాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాయితోజు లక్ష్మి–సోమన్న గృహప్రవేశానికి హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు



- **పట్టు వస్త్రాలతో సత్కారం... సేవా స్ఫూర్తిని చాటిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత**

కేసముద్రం వెలుతురు మే 04:

మిత్రులు, కుటుంబసభ్యులు కాయితోజు లక్ష్మి-సోమన్న దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ తన సోదరుడు సాయి గౌడ్ తో కలిసి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా సమ్మి గౌడ్ గృహ యజమానుల కుటుంబ సభ్యులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.. ఆయన అందించిన పట్టు వస్త్రాలు కేవలం బహుమతిగా కాకుండా, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచాయి.

అనంతరం గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో సమ్మి గౌడ్ గారు భక్తిశ్రద్ధలతో పాల్గొని, పూజ కార్యక్రమాలను ఆచార సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. వ్రతాంతరంలో స్వామివారి తీర్థప్రసాదాలను వినమ్రంగా స్వీకరించారు...ఈ సందర్భంగా ఇలాంటి శుభసందర్భాల్లో పరస్పరం ఆనందాన్ని పంచుకోవడం మన సంస్కృతికి అద్దం పడుతుంది. మన మధ్య ప్రేమాభిమానాలు, సేవా భావం పెరిగితే సమాజం మరింత బలపడుతుంది. ఈ నూతన గృహంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహానికి ఆశీస్సులు అందజేశారు. వేడుక అంతా ఆధ్యాత్మికత, ఆనందోత్సాహాలతో కళకళలాడింది..

## శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో 9వ సోమవారం అన్నదాన కార్యక్రమం

- **ఈ సోమవారం అన్నదాన ప్రభువు మహమ్మద్ షకేర్**

మంచాల వెలుతురు మే 04:





మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సోమవా రంరోజు గౌడ సంఘం పెద్దలు దాతలసహకారంతో శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు ఈసోమవారం అన్నదాన ప్రభువు మహమ్మద్ షకెర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ముందుగా గౌడ సంఘం పెద్దలు అన్నదాన ప్రభువు కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేశారు భక్తులకు దగ్గర ఉండి అన్నదాన ప్రసాదం వడ్డించిన కమిటీ సభ్యులు ఎన్నుదుల మ హేష్ బొద్రమోని అంజయ్య ముదిరాజ్ దొడ్డి జంగయ్య ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమనికి అ వసరమైన వంట సామాగ్రి ప్లేట్లు గ్లాసులు బేషన్లు బకెట్లు జగ్గులు పంపిణీ చేసిన పాండాల కృష్ణగౌడ్ గిన్నెలు పంపిణీ చేసిన గౌడ సంఘం అధ్యక్షుడు తంగడపల్లి నరేందర్ గౌడ్ మరగోని రాజ య్యగౌడ్ పాండాల జగన్ గౌడ్ అన్నదాన కార్యక్రమనికి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసి నం దుకు శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి గౌడ సంఘం పెద్దలకు దాతలకు ప్రత్యేక ధ న్యవాదాలు తెలిపారు వచ్చే 10వ సోమవారంరోజు అన్నదాన ప్రభువు పాండాల జగన్ గౌడ్ తన తండ్రి క్రీస్తు శేషులు ఎట్టయ్యగౌడ్ పేరుమీద అన్నదానం చేస్తారు ఎవరైనా అన్నదానం చేయించే దాతలు ముందుగా సమాచారం ఇవ్వాలని శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి గౌడ సంఘం అధ్యక్షుడు తంగడపల్లి నరేందర్ గౌడ్ చెప్పారు ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాముల గురుస్వామి లొంగరి దాసు గౌడ సంఘం పెద్దలు సుంకరి జంగయ్యగౌడ్ చెరుకు నరసింహగౌడ్ అంతటి రాజు గౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ గడ్డం భాస్కర్ గౌడ్ పాండాల రాములుగౌడ్ భక్తులు ఎన్నుదుల సురేష్ కొత్తపల్లి శేఖర్ గౌడ్ పోల గోని నాగేష్ ముదిరాజ్ మద్ది బాషా పిడుగు సత్యం నారి బాషా ఆర్ల బాలరాజు బోయపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పర్‌పల్లి హైదర్‌గూడ డివిజన్‌లో బీజేపీ శ్రేణుల ఘన విజయోత్సవాలు





రాజేంద్రనగర్ వెలుతురు మే 04:

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకుని, ఉప్పర్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు మిన్నంటాయి.

**ముఖ్య విశేషాలు:**

బాణాసంచా & మిఠాయిలు: బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బాణాసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు.

నాయకత్వానికి కృతజ్ఞతలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి, దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న హోంమంత్రి అమిత్ షా గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై గురి ఈ విజయం దేశవ్యాప్తంగా బీజేపీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్ రెడ్డి గారితో పాటు పలువురు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు,

సులేగా విట్టల్ (బీజేపీ సీనియర్ లీడర్) పెద్ద బొక్కబాల్ రెడ్డి గోనె మోహన్ రెడ్డి, గోనె శ్రీకాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి పవన్ (డివిజన్ జనరల్ సెక్రెటరీ) పలుగుచెరువు నరేందర్, లింగాల రాకేష్ కరుణాకర్ గౌడ్, ఆదిరాల కిరణ్ విశాల్, సాయి, సిద్ధు మరియు ఇతర కార్యకర్తలు.ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మా లక్ష్యం." బొక్క బాల్ రెడ్డి

## అకాల వర్షా లతో నష్టపోయిన రైతులను, ఇల్లు దెబ్బతిన్న వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి



- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

హైదరాబాద్ వెలుతురు మే 04:

నిన్న కురిసిన అకాల వర్షాలు మరియు బలమైన ఈదురు గాలుల వల్ల నష్టపోయిన ప్రజలను వెంటనే ఆదుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈదురు గాలుల ప్రభావంతో నిమ్మకాయలు, మామిడికాయలు భారీగా నేలరాలాయని తెలిపారు. అలాగే బలమైన గాలుల వల్ల ఇళ్ల పైకప్పుల రేకులు ఎగిరిపోయి, ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా తడిసిపోయిందన్నారు. దీంతో నిరుపేద కుటుంబాలు నిలువ నీడ లేక వీధిన పడిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రకృతి వైపరీత్యంతో రైతులు, ఇంటి యజమానులు సర్వం కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు.

అకాల వర్షాల కారణంగా వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని, ఐకెపి కేంద్రాల నిర్వహణలో జరిగిన జాప్యం కూడా దీనికి కారణమని పేర్కొన్నారు. తడిసిన ధాన్యంపై ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులనుసత్వరమే పరిష్కరించాలి



- **అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ మరియు విజయేందర్ రెడ్డి**

మేడ్చల్ వెలుతురు మే 04:

సోమవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (IDOC)లోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విజయేందర్ రెడ్డి పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 74 దరఖాస్తులను అధికారులు నేరుగా ప్రజల నుండి స్వీకరించారు. ఇందులో భూ సంబంధిత సమస్యలు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మరియు స్థానిక మున్సిపల్ సమస్యలపై ప్రజలు విన్నవించుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు, ఆయా విభాగాల అధికారులతో ఫోన్ ద్వారా మరియు నేరుగా మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, నిబంధనల ప్రకారం అతి తక్కువ సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి స్థితిగతులను నిరంతరం పర్యవేక్షిస్తామని క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ విజయ సంబరాలు



- **చౌటుప్పల్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిల పంపిణీ**
- **బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది**
- **2028 లో తెలంగాణలోనూ గెలుపే లక్ష్యం**
- **కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని పిలుపు**

చౌటుప్పల్ వెలుతురు మే 04:

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ జెండా ఎగురవేసిన నేపథ్యంలో మున్సిపల్ మరియు రూరల్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం దేశానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదే ఉత్సాహంతో 2028 ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగురవేయాలని, అందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షుడు కైరం కొండ అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీకి చెందిన పలువురు నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కొరటికల్ రైతు వేదికలో రైతు వారోత్సవం ఘనంగా నిర్వహణ

మునుగోడు మే 04 (వెలుతురు):



మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామ రైతు వేదిక నందు రైతు వారోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు,నేల ఆరోగ్య పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయం,సమతుల్య ఎరువుల వినియోగం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సరస్వతి పద్మజ గారు మాట్లాడుతూ,రైతు భవిష్యత్తు నేల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. నేలలో పోషకాల సమతుల్యతను కాపాడుతూ,అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు.అలాగే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని,సేంద్రియ పద్ధతులను అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించవచ్చని వివరించారు.మార్కెట్‌లో వినియోగదారులు అధికంగా కోరుకునే సన్న వరి రకాల సాగుపై రైతులు దృష్టి సారించి,నాణ్యమైన ఉత్పత్తులతో మంచి లాభాలు పొందాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్ గారు మాట్లాడుతూ,సంప్రదాయ పంటలతో పాటు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు,కూరగాయల సాగు ద్వారా తక్కువ కాలంలో మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని రైతులకు వివరించారు. ఉద్యానవన పంటల సాగులో ఆధునిక సాంకేతికత,నీటి యాజమాన్యం,నాణ్యమైన విత్తనాల ఎంపిక వంటి అంశాల్లో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య గారు మాట్లాడుతూ, రైతులే దేశానికి వెన్నెముక అని కొనియాడారు. రైతులందరూ వ్యవసాయ అధికారుల సలహాలు ,సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి, సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులతో లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందజేసి, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూమి స్థితిగతులను అర్థం చేసుకొని,శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ గారు,ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్ గారు,కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య గారు, ఉప సర్పంచ్ మందులు అంజయ్య గారు, దుబ్బకాల్వ ఉప సర్పంచ్ కంబాలపల్లి శంకర్ గారు,వార్డు సభ్యులు దండు లింగస్వామి, బొల్లం యాదయ్య, మాదిరెడ్డి దేవకమ్మ,కొండ వెంకన్న,వ్యవసాయ విస్తరణ అధికారి తేలుకుంట్ల వెంకటేష్,గ్రామపంచాయతీ బొడ్డుపల్లి కార్యదర్శి శ్రీనివాస్,సాయిల్ హెల్త్ వాలంటీర్లు మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా - శాస్త్రీయ వ్యవసాయమే అభివృద్ధికి మార్గం అనే సందేశంతో నిర్వహించిన ఈ రైతు వారోత్సవం రైతుల్లో కొత్త ఆలోచనలకు నాంది పలికింది.

## రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతు సమస్యలపై ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 04:



మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో మార్కెట్ యార్డులో రైతుల యొక్క వరి ధాన్యం నెల రోజుల నుండి కుప్పలు కుప్పలుగా పేరుకపోయి ఉన్నప్పటికీ మార్కెట్లో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకుండా జాప్యం చేస్తూ మిల్లర్ల దగ్గర లారీ వెళ్ళినాక మీ ధాన్యంలో తరుగు ఉంది. అని క్వింటాల్కు 5 కేజీల చొప్పున కట్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేస్తూ ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్, గొలుసుల సత్తయ్య, పులిపలుపుల వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్కే చాంద్, మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య పిట్టె కృష్ణారెడ్డి నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి, గంగుల రాఘవరెడ్డి, బొల్లం సతీష్, బుర్ర శ్రీశైలం, నక్క నరేందర్, జెట్టి శివప్రసాద్, ముక్కామల నరేందర్, కోళ్ల కిషన్, నల్ల సైదులు, చిన్నపాక శ్రీనివాస్, ముక్కామల సత్తయ్య, గుండు రమేష్, బత్తిని మహేష్, మద్యపురి పద్మయ్య, బొడ్డుపల్లి రాజు, కన్నెబోయిన వెంకటేశం, రాస వెంకటేశ్వర్లు, కంచి నరసింహ, బొలుగుల కృష్ణ, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, కోనూరు లింగస్వామి, వంగాల యాదయ్య, వర్కల రమేష్, సింగం రోశయ్య, చొప్పరి లింగయ్య, మందడి నర్సిరెడ్డి, చలమల్ల బిక్షం రెడ్డి, వంగాల సాయి, గంగాదేవి జంగయ్య, గుండాల మల్లేశం, వర్కల మల్లేశం, తాడూరి జంగయ్య, ముక్కామల శ్రీను రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాల పంపిణీ

మునుగోడు మే 04 (వెలుతురు):



మునుగోడు మండలం పులిపల్పుల గ్రామ రైతు వేదికలో సోమవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రైతుల వ్యవసాయాభివృద్ధి,నేల సారాన్ని కాపాడటం, నాణ్యమైన పంటల ఉత్పత్తి లక్ష్యంగా భూసార పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ దొటీ నారాయణ గారు,గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు గారు రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాలను చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి వ్యవసాయ పరిస్థితుల్లో ప్రతి రైతు తప్పనిసరిగా తన భూమికి భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్షల ద్వారా నేలలో ఉన్న పోషక పదార్థాల స్థాయిని తెలుసుకొని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగించాలని కోరారు. ఇలా చేయడం వల్ల అనవసర ఎరువుల వినియోగం తగ్గి ఖర్చులు తగ్గడమే కాకుండా,అధిక దిగుబడితో పాటు నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చని రైతులకు వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ గారు మాట్లాడుతూ, "నేలతల్లి ఆరోగ్యమే రైతు భవిష్యత్తుకు బలమైన పునాది" అని పేర్కొన్నారు. భూసారాన్ని పెంపొందించుకోవడానికి రైతులు పచ్చిరొట్టె ఎరువులు,హరిత ఎరువులు,పశువుల ఎరువులు వంటి సేంద్రియ వనరులను విస్తృతంగా వినియోగించాలని సూచించారు.అలాగే ప్రకృతి వ్యవసాయం,సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు దృష్టి మళ్లించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ నేల సహజ సారాన్ని కాపాడాలని కోరారు.ఈ విధానాల ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా భావితరాలకు సారవంతమైన నేలను అందించగలమని అవగాహన కల్పించారు.ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని,వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపడితే రసాయన ఎరువులపై అయ్యే అధిక వ్యయం తగ్గి, పంటల నాణ్యత పెరిగి,రైతుకు మంచి ఆదాయం లభిస్తుందని వివరించారు.రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో FPO చైర్మన్ జాజుల స్వామి గారు, గ్రామ కార్యదర్శి రమేష్ గారు,గ్రామ రైతులు ఖమ్మంపాటి సాదేవుడు,సోమగోని రామస్వామి, కొంపల్లి అచ్చయ్య,బొలుగురి వెంకులు,వాలంటీర్లు అశోక్,రమేష్,లింగస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రైతు సంక్షేమం నేల సంరక్షణ సేంద్రియ వ్యవసాయం అనే లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతుల్లో కొత్త అవగాహనను తీసుకువచ్చి వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కుమ్మర సంఘం(TRKS) మునుగోడు మండల అధ్యక్షుడిగా భూపాల్ ఖమ్మంపాటి ఏకగ్రీవ ఎన్నిక

మునుగోడు మే 04 (వెలుతురు న్యూస్ ):



మునుగోడు మండలంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS)నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ముఖ్య సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సమావేశానికి నియోజకవర్గ కన్వీనర్ సిలివేరు సత్తయ్య అధ్యక్షత వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న కుమ్మర సంఘ సభ్యులు, పెద్దలు,యువ నాయకులు, గ్రామ కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ భవిష్యత్ కార్యాచరణ,బలోపేతం,కుమ్మర వృత్తిదారుల అభ్యున్నతి,సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సమర్థవంతమైన నాయకత్వం అవసరమని సభ్యులందరూ అభిప్రాయపడగా, మండల అధ్యక్షులుగా ఖమ్మంపాటి భూపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సామాజిక సేవలో ముందుండి పనిచేస్తున్న భూపాల్ ఖమ్మంపాటి కుమ్మర కుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ,కుమ్మరి కుటుంబాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా భూపాల్ ఖమ్మంపాటి మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని ప్రతి కుమ్మరి కుటుంబానికి సంఘం అండగా నిలిచేలా కృషిచేస్తానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.సంప్రదాయ కుమ్మరి వృత్తికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు యువతను సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తానని తెలిపారు.ఈ ఎన్నిక పట్ల మండలంలోని కుమ్మరి సంఘ నాయకులు,గ్రామ కమిటీ సభ్యులు,యువత హర్షం వ్యక్తం చేస్తూ భూపాల్ ఖమ్మంపాటి గారికి ఘన అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మండల కుమ్మరి సంఘం ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఈ ఏకగ్రీవ ఎన్నిక సంఘ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిపోతుందని సభ్యులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు ఖమ్మంపాటి DR సత్యనారాయణ,జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి,మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు ఏరుకొండ నాగరాజు, నియోజకవర్గ ఇంచార్జి సిలివేరు సత్తయ్య పాల్గొని నూతన మునుగోడు మండలం కార్యవర్గని ఎన్నుకున్నారు,మండల అధ్యక్షులు గా ఖమ్మంపాటి భూపాల్ గారిని ప్రధాన కార్యదర్శి సిలివేరు సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి సత్తయ్య, కోశాధికారి నాంపల్లి కృష్ణ,మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్యగార్లను ఎన్నుకున్నారు ,గ్రామ కమిటీ సభ్యులు, కుల పెద్దలు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు గురైన బాలుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

- **కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్**

భువనగిరి, మే 4 (వెలుతురు న్యూస్ ):



జరిగిన భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో 32వ వార్డు కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్ పాల్గొని, తన వార్డు పరిధిలోని తారక రామా నగర్‌లో కుక్క కాటుకు గురైన బాలుడు ప్రియంశ్ ఉదంతాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వీధి కుక్కల దాడిలో చిన్నారి ప్రియంశ్ ఒక కనుగుడ్డును కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాలుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి రూ. 5 లక్షలను బాలుడి పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ (FD) చేయాలని ఆమె కౌన్సిల్‌ను డిమాండ్ చేశారు. అలాగే, కంటి చూపు కోల్పోయిన సదరు బాలుడికి వెంటనే 'సదరం' (SADAREM) సర్టిఫికేట్ ఇప్పించి, ప్రభుత్వం నుండి అందే దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

బాలుడి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున, మానవీయ కోణంలో స్పందించి మున్సిపాలిటీ తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వార్డులో వీధి కుక్కల బెడదను నివారించేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

## భువనగిరి పట్టణానికి గ్రామ పాలన అధికారులను పెంచాలి : కౌన్సిలర్ జాలిగం విగ్నేష్

భువనగిరి, మే 04 (వెలుతురు న్యూస్ ):



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకా రెడ్డి సార్ గారిని కలిసి పట్టణంలో జనాభా ప్రకారం నలుగురు గ్రామ పాలన అధికారులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉండడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని అందులో ఇప్పుడు కొత్త విద్యా సంవత్సరం మొదలవుతున్నందున విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్, రెసిడెన్షియల్ ఇతర సర్టిఫికెట్ల కొరకు ఎక్కువ మంది రావడంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది కాబట్టి వెంటనే భువనగిరి పట్టణానికి మరో ముగ్గురు గ్రామ పాలన అధికారులను కేటాయించి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి అడిషనల్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ వెంట ప్రజా సంఘాల నాయకులు కూతాడి సురేష్ పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు

మోత్కూర్, మే 4,(వెలుతురు న్యూస్ ):



ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాలు పశ్చిమబెంగాల్, అస్సాం' పాండిచ్చేరి, ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో బిజెపి గెలుపొందిన సందర్భంగా ఈరోజు బిజెపి మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచ కాల్చి మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెంగాల్ తరహాలో శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి ఫలితం రాబోతుందని ఆశాభవం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య సజ్జనం మనోహర్, చేకూరు మల్లేశం ,కందుకూరి ప్రకాష్, కొత్తకొండ ఉషారాణి, యేషబోయిన రమణ, ఎడ్ల రాము బద్దం మహేందర్ రెడ్డి, దొంతర బైన సత్యనారాయణ, టంగుటూరి వెంకన్న,నిలిగొండ మచ్చగిరి,పురుగుల కృష్ణ,గందే ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిలర్ల దోపిడీని అరికట్టాలి

గుండాల మే 4(వెలుతురు):



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తాలు,తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను చేస్తున్న దోపిడీ అరికట్టి ధాన్యం కాంటాలు,ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా పార్టీ పిలుపు మేరకు మండలంలోని నూనెగూడెం ,మరిపడిగ గ్రామాలలోని ఐకేపీ,పిఏసియస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్సుపోర్టు కాంట్రాక్టర్ కాంటా వేసిన ధాన్యం బస్తాలకు సరిపడా లారీలను కల్లాల వద్దకు పంపాలని డిమాండ్ చేశారు.రైతులు తమ ధాన్యపు రాసులను కొనుగోలు కేంద్రాలలో పోసి నెల రోజులుగా నిల్వ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేందుకు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించి నామమాత్రంగా కాంటాలు వేయటం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యపు రాసుల వద్ద పడిగాపులు పడున్నారని పేర్కొన్నారు. కాంటా వేసిన ధాన్యం బస్తాలు లారీలలో రైస్ మిల్లుకు తరలించినప్పటికి,రైస్ మిల్లు యజమానులు వెంటనే దిగుమతి చేయకుండా బి గ్రేడ్ వేసి తాలు,తరుగు పేరుతో క్వింటాలుకు ఐదు కేజీలు కట్ చేసేందుకు అనుమతిస్తేనే లోడ్ దించుకుంటామని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.అకాల వర్షాలు వాతావరణ మార్పులతో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,కొనుగోలు కేంద్రాలలో పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోవడం,బహిరంగ ప్రదేశాలలో దాన్యం నిల్వ ఉంచడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. మద్దత్తు ధర చెల్లించవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం,అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం రైతులను అన్యాయం చేయడమేనని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో దాన్యం రాసులు,రైస్ మిల్లులను ప్రత్యక్షంగా పరిశీలించి కొనుగోళ్ళు వేగవంతం చేసి,రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనంతుల అంజయ్య,పెద్ద రామయ్య,రైతులు శ్రీనివాస్ రెడ్డి,బిక్షం రెడ్డి,పానుగంటి ఎల్లయ్య,లింగస్వామి,పూలమ్మ,సాయి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి



- **తాలు,తరుగుడు పేరుతో రైతులను దోపిడీ చేయొద్దు.**
- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 04:

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి తరుగుడు, తాలు పేరుతో రైతులను దోపిడీ చేయవద్దని, జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో గ్రామ సిపిఎం నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా, అకాల వర్షాలు రైతుల్ని ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో తీవ్రమైన ఇబ్బంది రైతాంగం ఎదుర్కొంటుందని వాపోయారు. ఆర్థిక భారం మోస్తూ వడ్లు పట్టినా కూడా తాలు పేరుతో కోతలు విధించడంతో కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి నెలకొన్నదని 6 వేలం కష్టపడిన రైతుకు చివరికి కన్నీళ్లు మిగులుతున్నాయని ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్య తీసుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత పెరగడంతో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, గన్ని బ్యాగులు లారీల కొరత లేకుండా చూడాలని, 26 కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, కూనూరు వెంకటేశం, దాడి మల్లారెడ్డి, అంబటి సురేందర్ రెడ్డి,బైరెడ్డి మల్లారెడ్డి, కట్ట లక్ష్మారెడ్డి, కట్ట భాస్కర్ రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, కనుకుంట్ల జన్నారెడ్డి,కంకల సైదులు, మోటి రమేష్, కూనూరు మల్లేశం పాల్గొన్నారు.

## చిరాగ్ పల్లి పరిధిలో మహిళ అదృశ్యం – కేసు నమోదు

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కనిపించకపోవడం పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ రెడ్డి సోమవారం సాయంత్రం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం, మిర్జాంపల్లి తండా, మొగుడంపల్లి మండలానికి చెందిన నెనావత్ పండు (43), వృత్తి వ్యవసాయం, సోమవారం (04052026) మధ్యాహ్నం 01:00 గంటలకు పోలీస్ స్టేషన్‌కు హాజరై తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, తన భార్య నెనావత్ రేఖాబాయి (40) గత 10 సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ నెల 27వ తేదీన ఫిర్యాదుదారు తన కుమారుడితో కలిసి మందులు తెచ్చుకునేందుకు ఆసుపత్రికి వెళ్లగా, రేఖాబాయి ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. అదే రోజు సాయంత్రం సుమారు 06:00 గంటలకు తిరిగి వచ్చినప్పుడు ఆమె ఇంట్లో లేకపోవడంతో కుటుంబ సభ్యులు,



బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు.

కనిపించని మహిళ వివరాలు:

పేరు: నెనావత్ రేఖాబాయి

వయసు: 40 సంవత్సరాలు

ఎత్తు: సుమారు 5 అడుగులు

వర్ణం: తెల్లగా

దుస్తులు: ఎరుపు రంగు చీర

ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. పై వివరాల మేరకు ఎవరైనా సమాచారం అందించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## హోంగార్డ్ మొగులయ్యకు అండగా నిలిచిన భీమ్ ఆర్మీ



- **సిద్ధు రావణ్ చేత ఆర్థిక సహాయం...**

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన మొగులయ్య అనే వ్యక్తి గతంలో పోలీస్ డిపార్ట్మెంట్‌లో హోంగార్డుగా పనిచేసి కుటుంబాన్ని పోషించేవాడు. ఎస్సీ మాల వర్గానికి చెందిన ఆయన ఇటీవల పక్షవాతం బారినపడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. శారీరక పరిస్థితి క్షీణించడంతో పాటు ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొంటూ మెరుగైన చికిత్స కోసం సహాయం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఏర్పడింది.

ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ సిద్ధు రావణ్ స్పందించి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. మొగులయ్యకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలోని దాతలు, ప్రజలు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. మొగులయ్య త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భీమ్ ఆర్మీ తరఫున అందించిన ఈ సహాయం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది. ఈ కార్యక్రమంలో నర్సింలు, బలరాం కాంబ్లే, నరసింహ, అశోక్ (పోలీస్), సందీప్, నాని, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## భారతావని కాషాయమయం కాబోతుంది: మాజీ కౌన్సిలర్ మాధురి ఆనంద్

**సంగారెడ్డి వెలుతురు మే 04:**

మహిళా బిల్లును అడ్డుకున్నందుకు టీఎంసీ, కాంగ్రెస్, డీఎంకే పార్టీలపై ప్రజలు తమ ఆగ్రహాన్ని ప్రజాస్వామ్య ఆయుధమైన ఓటుతో వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమిష్టి శ్రమతో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం మరింత బలపరుస్తూ బీజేపీ ఘన విజయాన్ని నమోదు చేసింది. వారసత్వ రాజకీయాలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ కుటుంబ ఆధిపత్యం నుండి విముక్తి ఆకాంక్షిస్తూ, 'కాంగ్రెస్ ముక్త్ భారత్' వైపు దేశం ముందుకు సాగుతోంది. ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోటగా పేరొందిన ప్రాంతం, ప్రస్తుతం టీఎంసీ ఆధిపత్యంలో ఉన్న ప్రాంతంలో బీజేపీ 200కి పైగా సీట్లతో ఘన విజయాన్ని సాధించింది. ఈ విజయానికి కారణమైన బెంగాల్ ప్రజలకు, అక్కడి కార్యకర్తలు, నాయకులకు దేశవ్యాప్తంగా ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వరుసగా మూడోసారి అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ అధికారం సాధించడం ద్వారా, ప్రజలు బిజెపి పార్టీ సుపరిపాలనపై ఉన్న తమ గట్టి విశ్వాసాన్ని మరొకసారి చాటిచెప్పారు. మున్ముందు తెలంగాణలో జరిగిపోయే జిహెచ్ఎంసి ఎలక్షన్స్ అసెంబ్లీ



ఎలక్షన్స్ లక్ష్యంగా కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలన పట్ల ఉన్న ఆగ్రహాన్ని వ్యక్తీకరించేందుకు తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారు. అద్భుతమైన నాయకత్వం, అంకితభావం కలిగిన కార్యకర్తలు ఈ ఘనమైన విజయం సాధ్యమైందని అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ తూముల మాధురి ఆనంద్ తెలియజేశారు.

## రైతు వారోత్సవంలో భూసార పరీక్షలపై అవగాహన

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త శైలజ పాల్గొని వ్యవసాయంలో భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రైతు తమ పొలాల్లో కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి



పరీక్ష చేయించుకోవాలని, ఆ పరీక్షల ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులు వినియోగించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల పంటల దిగుబడులు పెరగడంతో పాటు వ్యయాలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా జీలుగా, జనుము, పిల్లిపెసర వంటి పచ్చి ఎరువులను సాగు చేసి భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని చెప్పారు. పశువుల ఎరువు, కోడి ఎరువు వంటి సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూమి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అధిక మోతాదులో రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల చౌడుకు గురవుతుందని హెచ్చరిస్తూ, అలాంటి పరిస్థితుల్లో జిప్సం వినియోగం అవసరమని, దీనికి వ్యవసాయ శాఖ సబ్సిడీ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మద్దా ప్రేమలత, శంకర్ రెడ్డి, దోమల ప్రవీణ్, అలాగే రైతులు కృష్ణకాంత్, బోయిన జగన్, నరసింహులు, కన్నం రవి, శశికాంత్, అంజన్న, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మహానందీశ్వర ఆశ్రమంలో వైభవంగా ఆధ్యాత్మిక మహోత్సవాలు

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండల కేంద్రంలో ఉన్న మహానందీశ్వర ఆశ్రమంలో మంగళవారం నుంచి ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. పూజ్యశ్రీ శివానందగిరి మహారాజ్ వారి ఆధ్వర్యంలో మే నెల పొడవునా నిర్వహించనున్న ఈ మహోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణలు, భక్తి గీతాలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం, తీర్థప్రసాద వితరణతో పాటు సేవా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మహోత్సవాల కోసం ఆశ్రమ సభ్యులు, గ్రామస్థులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, శ్రీశ్రీశ్రీ సోమలింగి శివాచార్య స్వామి, శ్రీశ్రీశ్రీ విరేశ్వర శివాచార్య స్వామి, మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, దేవగిరి మహారాజ్, హవ మల్లినాథ్ మహారాజ్, కాశీనాథ్ బాబా, సంగ్రామ్ మహారాజ్, శివయోగి శివాచార్య స్వామి, అంబిక శివయోగి స్వామి తదితర ఆధ్యాత్మిక గురువులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మే 10 నుంచి 12 వరకు ప్రధాన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 10న గౌరీ గణపతి పూజ, అంకురార్పణ, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, గోపూజ, మండల ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, హవనాలు, మహామంగళహారతి నిర్వహించనున్నారు. మే 11న కాశీ విశ్వనాథుడికి రుద్రాభిషేకం, నవగ్రహ



పూజలు, నాగదేవత పూజలు, గురుపాదుక పూజ, ఆంజనేయ స్వామి అభిషేకం, రుద్రహోమం, దత్తహోమం, మన్యు హోమం నిర్వహించబడతాయి. మే 12న మహా రుద్రాభిషేకం, సకల దేవతా హవనాలు, జయాది హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమం, అనంతరం విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుడి కళ్యాణోత్సవం వైభవంగా జరగనుంది. ప్రతిరోజూ సాయంత్రం వివిధ గ్రామాల భజన మండళ్లు భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పనున్నాయి. మే 5 నుంచి 11 వరకు న్యామతాబాద్, కుప్పానగర్, బిడకన్న, నాగులపల్లి, సంగాపూర్, కన్జమాల్పూర్, మామిడ్గి, రాజోల, కల్బమల్, ఏడాకులపల్లి తదితర ప్రాంతాల భజన బృందాలు పాల్గొననున్నాయి. మే 12న ఉదయం 10:30 గంటలకు బీదర్‌కు చెందిన శ్రీ శివకుమార్ పంచాల్ ఆధ్వర్యంలో సంగీత్ దర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం వేదాంత సభ, తీర్థప్రసాదం, అన్నదానం కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులందరూ ఈ మహోత్సవాలలో పాల్గొని దత్తాత్రేయుడు, కాశీ విశ్వనాథుడి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## జి.ఓ. నెం 7తో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో – తక్షణమే రద్దు చేయాలి

- **ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం**

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఎన్నో సంవత్సరాలుగా ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ పథకాలపై ప్రభుత్వం తీసుకు వచ్చిన జి.ఓ. నెం 7 తీవ్ర ప్రభావం చూపుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. జి.ఓ.



నెం 7 ద్వారా ఈ పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కళాశాలలు ఫీజుల బకాయిల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ, సర్టిఫికెట్లు, హాల్ టికెట్లు నిలిపివేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల విద్యార్థులు మానసికంగా తీవ్ర వేదనకు గురవుతున్నారని పేర్కొన్నా. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం ప్రకారం ముందుగా విద్యార్థులే ఫీజులు చెల్లించి, తర్వాత ప్రభుత్వం చెల్లిస్తామన్న విధానం అమలు చేయడం పేదలకు భారంగా మారిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం కారణంగా అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పరిపాలనా సంస్కరణ కాదని, పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా పేద విద్యార్థులపై శ్రద్ధ ఉంటే, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలన్నింటిని వెంటనే విడుదల చేసి, జి.ఓ. నెం 7ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగ సాధనలో కొత్త దిశ ... జహీరాబాద్‌లో ట్రైనింగ్ సెంటర్

- **విద్యార్థులు, యువత సాధన కోసం అబ్ స్టాకల్ నిర్మాణానికి భూమిపూజ...**
- **భూమిపూజలో పాల్గొన్న రూరల్ ఎస్ఐ కాశినాథ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్...**

**జహీరాబాద్ వెలుతురు మే 04:**

జహీరాబాద్ పట్టణంలో యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించేందుకు ప్రోత్సాహం కల్పించే దిశగా కీలక అడుగు పడింది. స్థానికంగా యువతకు శారీరక సాధన, ప్రాక్టీస్ సౌకర్యాలు కల్పించేందుకు అబ్‌స్టాకల్



ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ కాశినాథ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో యువతకు సరైన మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల అనేక అవకాశాలు చేజారుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ముఖ్యంగా పోలీస్ శాఖలో చేరాలనుకునే యువతకు శారీరక దృఢత్వం ఎంతో అవసరమని, ఈ అబ్‌స్టాకల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా వారికి సరైన సాధన వేదిక లభిస్తుందని చెప్పారు. ఇలాంటి సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో లేకపోవడం వల్ల యువత వెనుకబడుతున్నారని, ఈ కేంద్రం ద్వారా స్థానిక విద్యార్థులు, ముఖ్యంగా ఎన్సీసీ క్యాడెట్లు మరియు ఉద్యోగార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. విష్యత్తులో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. రంజోల్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఈ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి యువజన కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో సహకారం అందుతోంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.ఎన్ గుప్తా, హెచ్ఓడి రమేష్ కుమార్, ఏఎన్ఓ సంతోషి తదితరులు పాల్గొని యువతకు ప్రోత్సాహం అందించారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోలీస్ ఉద్యోగాలు సాధించాలని అతిథులు ఆకాంక్షించారు.

## శ్రీ రామ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం





**మానకొండూరు వెలుతురు మే 04:**

మానకొండూరు (గంగిపల్లి) ఉప మండలంలోని కొండపల్కల గ్రామంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ, సభాధ్యక్షులు హిందూ సమ్మేళన అధ్యక్షులు రంగు సంపత్ ఆధ్వర్యంలో జరిగిన హిందూ సమ్మేళనం ప్రోగ్రాం కు ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను , సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మానవుడిగా పుట్టడం గొప్పవరం , అందులో భారతదేశంలో హిందువుగా జన్మించడం మన అదృష్టం అని తెలిపారు. భారతదేశం హిందుత్వం ఆధారంగా జీవిస్తుంది అని తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ వంద సంవత్సరాలలో ఆర్ఎస్ఎస్ దేశహితం , సమాజసేవ కోసమే పనిచేసిందన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని , ప్రస్తుతం జరుగుతున్న హిందూ సమ్మేళనాలు అందులో భాగమేనన్నారు. కులాలుగా విడిపోయిన హిందూ సమాజాన్ని ఏకం చేయడానికి, ఐకమత్యంతో ముందుకు కొనసాగేలా హిందూ సమ్మేళన ద్వారా దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద స్వామిజీ, మాట్లాడుతూ జై శ్రీరామ్ అనే నినాదం హిందువులని ఐక్యం చేసిందన్నారు. మహిళా వక్తగా గుత్తికొండ రమాదేవి గారు మాట్లాడుతూ, పురాతన కాలంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి మన పెద్దవాళ్ళు మన కట్టుబాట్ల గురించి మన ధర్మం, సంస్కృతి సంప్రదాయలు రామాయణం గురించి చెప్పేవారు, నేటి కాలంలో చిన్న చిన్న కుటుంబల వల్ల మన ధర్మం గురించి చెప్పేవారు లేకపోవడం వల్ల ధర్మ సంబంధితమైన విషయాలు మరుగున పడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మహిళలు మన కుటుంబ వ్యవస్థ నీ కాపాడవలసిన అవసరం ఉందన్నారు. హిందూ సమ్మేళనం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ ఉత్సవ సమితి అధ్యక్షులు రంగు సంపత్ ఆధ్వర్యంలో ఉత్సవ సమితి కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికికొండపల్కల,గంగిపెల్లి,చెంజర్ల,పెద్దూరుపల్లి, నిజాయితి గూడం ,గట్టుద్దెనపల్లి, ఖాదర్గూడెం గ్రామాలనుండి భారీ ఎత్తున హిందు ప్రజలు పాల్గొన్నారు.

# బెంగాల్ లో ఓట్ల చోరీ.. అందుకే బీజేపీ గెలుపు

- ఓటరు జాబితా సవరణ పేరుతో అక్రమాలు
- కొన్ని చోట్ల కౌంటింగ్ నిలిపివేతపై అనుమానాలు
- కేంద్ర బలగాల వినియోగంపై తీవ్ర అభ్యంతరం
- ఎన్నికల సంఘంపై కూడా మమతా బెనర్జీ విమర్శలు
- రాష్ట్ర పోలీసులు కేంద్రానికి లొంగిపోయారంటూ ఆరోపణ
- తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్న ఆరోపణ



**పశ్చిమ బెంగాల్ వెలుతురు మే 04:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల ప్రక్రియపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం అందుతున్న ట్రెండ్స్ ప్రకారం భారతీయ జనతా పార్టీ 190 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఈ పరిణామాలపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో బీజేపీ ఓట్లను దొంగిలించిందని మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేసి పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

"ఏజెంట్లు, అభ్యర్థులు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లొద్దు. ఇది ముందుగానే రచించిన పథకం. ప్రారంభ రెండు, మూడు రౌండ్లలో బీజేపీ ఆధిక్యంలో ఉన్నట్లు చూపించి తర్వాత పరిస్థితిని ప్రభావితం చేయాలన్న ప్రయత్నం జరుగుతోంది" అని మమతా బెనర్జీ అన్నారు. తాను ముందుగానే ఈ అంశంపై హెచ్చరించానని కూడా గుర్తుచేశారు. కొన్ని నియోజకవర్గాల్లో రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ప్రక్రియను నిలిపివేశారని ఆమె ఆరోపించారు. ఈ చర్యలు ఎన్నికల పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తున్నాయని అన్నారు. ఇదే సమయంలో టీఎంసీ అభ్యర్థులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గొద్దని పిలుపునిచ్చారు. కేంద్ర బలగాల వినియోగంపై కూడా మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. టీఎంసీని అణచివేయడానికే కేంద్ర బలగాలను బలవంతంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని శాంతిభద్రతల పేరుతో కేంద్ర జోక్యం పెరిగిందని విమర్శించారు. ఎన్నికల నిర్వహణపై బాధ్యత వహించే భారత ఎన్నికల సంఘం పైన కూడా ఆమె విమర్శలు గుప్పించారు. కేంద్ర బలగాలతో కలిసి ఎన్నికల సంఘం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక రాష్ట్ర పోలీసుల వ్యవహారంపై కూడా మమతా అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు పూర్తిగా కేంద్ర బలగాలకు లొంగిపోయారని, స్వతంత్రంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. దీంతో ఎన్నికల నిర్వహణలో సమతుల్యత కోల్పోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం సీట్ల ఆధిక్యంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న సమాచారం ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉందని అన్నారు. అధికారిక ఫలితాలు వెలువడే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావొద్దని సూచించారు. ఇప్పటికీ చాలా రౌండ్ల కౌంటింగ్ మిగిలి ఉందని, తుది ఫలితాల్లో టీఎంసీ విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందొద్దని, ధైర్యంగా నిలబడాలని కోరారు. రోవైపు రాష్ట్రంలో మొత్తం 293 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తాజా ట్రెండ్స్ ప్రకారం బీజేపీ 190 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, టీఎంసీ 97 స్థానాల్లో ముందంజలో ఉంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా చూస్తే, బెంగాల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ చుట్టూ తీవ్ర రాజకీయ ఆరోపణలు, ప్రతిఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తుది ఫలితాలు వెలువడే వరకు ఈ ఉద్రిక్తత కొనసాగనున్న సూచనలు కనిపిస్తున్నాయి.

# కేరళలో యూడీఎఫ్ విజయం వెనుక రేవంత్ వ్యూహం

- కేరళ అసెంబ్లీ ఫలితాల్లో యూడీఎఫ్ ఘన విజయం
- ఎల్‌డీఎఫ్‌కు ఎదురుదెబ్బ.. రాజకీయ సమీకరణాల్లో మార్పు
- రేవంత్ రెడ్డి ప్రచారం కీలకమైందని కాంగ్రెస్ నేతల వ్యాఖ్య
- సీఎం పినరయి విజయన్‌పై నేరుగా దాడి చేసిన రేవంత్
- అభివృద్ధి అంశాలను ఎజెండాగా మలిచిన ప్రచారం
- తెలంగాణ మోడల్‌ను కేరళ ప్రజలకు పరిచయం చేసిన రేవంత్
- లేఖలు, ప్రసంగాలతో విజయన్‌ను నిలదీసిన కాంగ్రెస్ నేత
- ఒక్క డైలాగ్‌తో ఎన్నికల దిశ మార్చారన్న బల్మూరి వెంకట్ వ్యాఖ్య
- రేవంత్ ప్రచారంతో అభ్యర్థులకు ఊపు వచ్చిందన్న విశ్లేషణ
- జాతీయ స్థాయిలో రేవంత్ ఇమేజ్ మరింత బలపడిన సంకేతాలు



**హైదరాబాద్ వెలుతురు మే 05:** కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిరిగినట్లు స్పష్టమవుతున్నాయి. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో పోటీ చేసిన కాంగ్రెస్ కూటమి స్పష్టమైన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ విజయానికి పలు అంశాలు కారణమయ్యాయని విశ్లేషణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఒక కీలక వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేరళలో యూడీఎఫ్ విజయంలో రేవంత్ రెడ్డి పాత్ర కీలకమైందని వారు పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్ రెడ్డి నేరుగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్పై విమర్శలు గుప్పించారని దయాకర్ గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన అంశాలపై విజయన్‌ను నిలదీసిన రేవంత్, ప్రజల్లో చర్చకు దారి తీసేలా ప్రచారం నిర్వహించారని అన్నారు. అదేవిధంగా కేరళ అభివృద్ధిపై పినరయి విజయన్‌కు రేవంత్ రెడ్డి లేఖలు కూడా రాశారని తెలిపారు. ఈ లేఖల ద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉన్న లోపాలను ఎత్తి చూపారని పేర్కొన్నారు. దీనివల్ల కేరళ ప్రజల్లో అవగాహన పెరిగిందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ఇక తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా రేవంత్ రెడ్డి కేరళలో ప్రచారం చేసినట్లు దయాకర్ తెలిపారు. తెలంగాణ మోడల్‌ను ఉదాహరణగా చూపిస్తూ ప్రజలకు ప్రత్యామ్నాయాన్ని వివరించారని చెప్పారు. ఇది ఓటర్లపై ప్రభావం చూపిన అంశాల్లో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కూడా రేవంత్ రెడ్డి పాత్రను ప్రశంసించారు. ఒక్క డైలాగ్‌తోనే ఎన్నికల దిశను మార్చేలా రేవంత్ ప్రసంగాలు ప్రభావం చూపాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో చైతన్యం కలిగించాయని పేర్కొన్నారు. "విజయన్ టైం అయిపోయింది" అన్న రేవంత్ వ్యాఖ్య కేరళలో పెద్ద చర్చకు దారి తీసిందని బల్మూరి వెంకట్ తెలిపారు. ఈ వ్యాఖ్య ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశంగా మారిందని అన్నారు. ప్రజల్లో మార్పు అవసరం ఉన్నదనే భావనను బలపరిచిందని విశ్లేషించారు. కేరళలో జరిగిన సభల్లో రేవంత్ రెడ్డి ప్రసంగాలు పార్టీ అభ్యర్థులకు మానసికంగా బలం ఇచ్చాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో ఆయన పాల్గొన్న కార్యక్రమాలు యూడీఎఫ్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొంటున్నారు. ఇక ఈ ఎన్నికల ఫలితాలతో రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో కూడా మరింత గుర్తింపు పొందుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో ప్రస్తావించడం ద్వారా ఆయన రాజకీయ ప్రభావాన్ని విస్తరించుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, కేరళలో యూడీఎఫ్ విజయం అనేక అంశాల సమ్మిళిత ఫలితం అయినప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రచారం కూడా కీలక పాత్ర పోషించిందని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఈ పరిణామాలు భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో ఆయన పాత్రను మరింత విస్తరించే అవకాశాలను సూచిస్తున్నాయి.

# తొలి ప్రయత్నంలోనే అదరగొట్టిన విజయ్



**అమరావతి వెలుతురు మే 04:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీవీకే పార్టీ అంచనాలకు మించి ప్రదర్శనతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయాల్లో తొలి అడుగే అయినప్పటికీ ఆ పార్టీ అధినేత విజయ్ ప్రజల్లో విశేష మద్దతు సాధించగలిగారు. ఫలితాల ప్రారంభ ధోరణుల్లోనే పలు నియోజకవర్గాల్లో టీవీకే అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతుండటం గమనార్హం. ఈ పరిణామం తమిళనాడు రాజకీయాల్లో కొత్త శక్తి ఆవిర్భావాన్ని సూచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినీ నటుడిగా సంపాదించిన ప్రజాదరణను విజయ్ రాజకీయాల్లోనూ సమర్థంగా వినియోగించుకున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా యువత, మధ్యతరగతి ఓటర్ల మద్దతు టీవీకేకు దక్కినట్లు ఎన్నికల ధోరణులు తెలియజేస్తున్నాయి. సామాజిక అంశాలపై స్పష్టమైన వైఖరి, ప్రజా సమస్యలపై ఫోకస్ చేయడం ఆయనకు అదనపు బలం చేకూర్చిన అంశాలుగా భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ విజయ్‌కు అభినందనలు తెలిపారు. 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో ''ఈ విజయం ఓటర్ల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోంది. రాజకీయ యవనికపై సరికొత్త కోణాన్ని ఆవిష్కరించారు'' అని పేర్కొన్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన విజయ్ బాధ్యత, నిబద్ధతతో ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. లోకేశ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీశాయి. ఇతర రాష్ట్రాల నేతల నుంచి కూడా స్పందనలు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. టీవీకే ఎదుగుదలతో తమిళనాడు రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయంగా బలంగా ఉన్న ప్రధాన పార్టీలకు టీవీకే గట్టి పోటీగా నిలవడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. మార్పు కోరుకునే ఓటర్ల భావోద్వేగాలను ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త తరహా రాజకీయాలకు ప్రజలు అవకాశమిస్తున్నారనే సంకేతంగా ఈ ఫలితాలను విశ్లేషకులు చూస్తున్నారు. మొత్తానికి, విజయ్ రాజకీయ ప్రస్థానం తొలి ప్రయత్నంలోనే ప్రభావం చూపించడం విశేషంగా నిలిచింది. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రజా సమస్యలపై తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి. తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయం ఆరంభమైందనే భావన ప్రస్తుతం వ్యక్తమవుతోంది.

# తెలంగాణలో బీజేపీదే అధికారం



**హైదరాబాద్ వెలుతురు మే 04:** తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఈ ఫలితాలు ఇండియా కూటమిపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లుగా స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ ఫలితాలు కేవలం కొన్ని రాష్ట్రాలకు పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో రాజకీయ దిశను మార్చే సంకేతాలుగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంగా తెలంగాణ రాజకీయాలపై కూడా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో చోటుచేసుకుంటున్న మార్పులు త్వరలోనే తెలంగాణలో కూడా కనిపిస్తాయని, రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజల్లో మార్పు కోరిక పెరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయంపై రామచందర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దాదాపు 33 సంవత్సరాల కమ్యూనిస్టు పాలన, ఆ తర్వాత 15 సంవత్సరాల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికిన ప్రజలు ఇప్పుడు కొత్త రాజకీయ మార్పును స్వాగతిస్తున్నారని అన్నారు. బెంగాల్ కోటను బీజేపీ ఛేదించడం చారిత్రాత్మక పరిణామమని పేర్కొన్నారు. అస్సాంలో కూడా బీజేపీ కూటమి మూడోసారి అధికారంలోకి రావడం పార్టీ పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. కుటుంబపరమైన రాజకీయాలు లేకుండా, అవినీతి రహితంగా పాలన అందించడమే విజయానికి కారణమని ఆయన చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించడంలో బీజేపీ విజయం సాధించిందని వివరించారు. ఇండియా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉత్తరాది-దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేసిన ఈ కూటమికి ప్రజలు తగిన సమాధానం ఇచ్చారని అన్నారు. దేశ సమగ్రతకు విఘాతం కలిగించే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. తమిళనాడు రాజకీయాలపై కూడా రామచందర్‌రావు స్పందించారు. అక్కడ అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం పార్టీ తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటోందని, ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఆ పార్టీ స్థితి మరింత క్షీణించే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

ఇక తెలంగాణలో బీజేపీ బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాల్లో కూడా పార్టీకి మద్దతు పెరుగుతోందని తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతంలో ముస్లిం వర్గాలకు చెందిన పలువురు బీజేపీలో చేరడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. ముస్లిం మహిళలు నరేంద్ర మోదీను పెద్దన్నగా భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని గుర్తించి పార్టీ దాన్ని సమర్థంగా వినియోగించుకుంటోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మే 10న జరిగే భారీ బహిరంగ సభపై కూడా ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ఈ సభకు భారీగా ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ సభ ద్వారా పార్టీ శక్తిని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే, తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆధారంగా చేసుకుని బీజేపీ నేతలు దేశవ్యాప్తంగా రాజకీయ మార్పులపై నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కూడా అదే ప్రభావం కొనసాగుతుందనే విశ్వాసంతో పార్టీ ముందుకు సాగుతోంది.

# జగిత్యాల ధ్యానం నిల్వలు కోసం సిరిసిల్ల గోదాములు కేటాయించండి

- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు మే 04:** జగిత్యాల జిల్లాలో రబీ సీజన్లలో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆఫరల్ పార్కులో ఉన్న గోదాములను కేటాయించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గారిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆకాల వర్షాలు, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం సుమారుగా మూడున్నర లక్షల మెట్రిక్ టన్నులు జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లులో నిలిచిపోయిందని తెలిపారు. ఈ రబీ సీజన్ లో జిల్లాలో మూడు లక్షల ఎకరాల వరి సాగు చేశారని సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడులు వస్తాయని అంచనా ఉందని మంత్రి వివరించారు. ప్రస్తుతం కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం నిలువ చేయడానికి రైస్ మిల్లులో స్థలం లేక తూకం వేసిన ధాన్యం లారీలు మిల్లుల వద్ద వేచి ఉంటున్నాయని మంత్రి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అపిరల్ పార్కులో ఉన్న గోదాముల్లో జగిత్యాల జిల్లా ధాన్యం నిల్వ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.

# జహీరాబాద్‌లో బీజేపీ విజయోత్సవాలు ఘనంగా నిర్వహణ



- పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి విజయాల సందర్భంగా భారీ ర్యాలీ...
- స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్న నాయకులు...

**జహీరాబాద్ వెలుతురు మే 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాల సందర్భంగా ఈ సంబరాలు నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు పూల సంతోష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజలు చూపుతున్న విశ్వాసానికి ఈ విజయాలు నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

ర్యాలీ అనంతరం కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు విజయ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్ హాజరై నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

ఈ వేడుకలో బీజేపీ నాయకులు సుదీర్, బండారి రమేష్ రెడ్డి, బంటు విశ్వనాథ్, దుర్గయ్య పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, రాఘవేందర్, అరుణ్ కుమార్ నాయక్, సురేష్, పూరి సోమ, అనిల్, బండి వెంకట్ విశ్వనాథ్ యాదవ్, రాయిపల్లి సునీల్, ప్రభాకర్ రెడ్డి, అక్షయ్ దేశ్పాండే, విజయరామరెడ్డి, నరేష్ పాటిల్, గంకటి బాల్ రెడ్డి, శ్రీనివాస్ సాబ్నే, శివ పూజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మూడు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల తి-మ్మాపూర్ మండల బిజెపి శ్రేణుల సంబరాలు..



**కరీంనగర్ వెలుతురు మే 04:**
పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం పట్ల తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం నుస్తులాపూర్ స్టేజి వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ , అస్సాం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం ప్రధాని మోదీ పనితీరుకు , ప్రజలు బిజెపి పట్ల పెట్టుకున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుపు చారిత్రకమైందన్నారు. దశాబ్ద కాలంగా పశ్చిమబెంగాల్ దుర్మార్గుల చేతుల్లో బందీ అయిందని, దశాబ్దకు కాలంగా బెంగాల్లో చీకటి పాలన కొనసాగిందన్నారు. ప్రధానంగా మమత బెనర్జీ రాక్షస పాలనకు బెంగాల్ ప్రజలు చమరగీతం పాడారన్నారు. మూడు రాష్ట్రాల్లో బిజెపికి భారీ విజయాన్ని అందించిన ప్రజలందరికీ తిమ్మాపూర్ మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.రాష్ట కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రామిడీ మల్లారెడ్డి,బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్,గండ్ల రాము, బోనాల మోహన్,మండల నాయకులు గడ్డం అరుణ్, ఏలకపల్లి స్వామి,బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,గంధం శ్రీనివాస్,ఐల రాజశేఖర్,ప్రదీప్ రెడ్డి,సునీల్ రెడ్డి,వేల్పుల ఓదెలు,పుట్ట ఓంకార,ఈశ్వర చారి,బొడ్డు శ్రీనివాస్, సుద్దాల సతీష్, మదిశెట్టి నరేష్,మల్లేశం గౌడ్,కోరిటాల వేణు, బుడిగే మహేష్ గౌడ్,సంతోష్,గాజుల అజయ్,బొడ్డు అశోక్,రామిడి మహేందర్ రెడ్డి పడాల అనిల్ మామిడి బాబు రేగురీ ప్రవీణ్ మల్లెంతుల అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ టికెట్ల కోసం ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్.. ముఠా అరెస్టు



**హైదరాబాద్ వెలుతురు మే 04:**
ఉప్పల్‌లో ఐపీఎల్ టికెట్ల కోసం ప్రముఖుల పేర్లతో ఫోన్ కాల్స్, నకిలీ అధికారిక లేఖలను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠాను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు బట్టబయలు చేశారు. ప్రధాన నిందితుడు అశోక్‌తోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఐపీఎల్ టికెట్ల కోసం న్యాయమూర్తులు, ఉన్నతాధికారులమంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యవర్గ సభ్యులకు ఫోన్ కాల్స్ చేయడంతోపాటు పీఎంఓ, గవర్నర్ కార్యాలయం, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, ముంబై క్రికెట్ అసోసియేషన్ పేర్లతో నకిలీ లేఖలు పంపించి టికెట్లు పొందేందుకు ప్రయత్నించారు. అనుమానంతో హెచ్‌సీఏ వర్గాలు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌కు సమాచారం అందించడంతో స్పెషల్ బ్రాంచ్, ఎస్‌ఓటీ పోలీసులు, హెచ్‌సీఏ కార్యవర్గసభ్యులతో కలిసి సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఈ కేసులో కీలక వ్యక్తి అశోక్ ఏపీలోని ప్రకాశం జిల్లా కందుకూరు ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. అతనితో పాటు మరో ఇద్దరు కూడా అదే ప్రాంతానికి చెందినట్లు సమాచారం.

# తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం.. అంబులెన్స్ ఢీకొని నలుగురు మృతి

- ఓరందూరు సమీప హైవేపై విషాదం
- ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్న అంబులెన్స్
- ఘటనాస్థలంలోనే నలుగురి ప్రాణాలు కోల్పోవడం
- ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు
- కోల్‌కతా నుంచి బెంగళూరుకు రోగి తరలింపు సమయంలో ప్రమాదం
- అంబులెన్స్‌లో డ్రైవర్‌తో కలిపి ఆరుగురు ప్రయాణం




**తిరుపతి , మెదక్ మే 04:**
తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కలకలం రేపింది. శ్రీకాళహస్తి సమీపంలోని ఓరందూరు హైవేపై అంబులెన్స్, లారీ మధ్య జరిగిన ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైవే పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన అంబులెన్స్ ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు అంబులెన్స్ పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ ఘటనలో అంబులెన్స్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించినట్టు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోల్‌కతా నుంచి ఓ రోగిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు అంబులెన్స్‌లో తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అంబులెన్స్‌లో డ్రైవర్‌తో సహా మొత్తం ఆరుగురు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఓరందూరు వద్ద హైవే పక్కన నిలిపి ఉన్న లారీని అంబులెన్స్ డ్రైవర్ గమనించకపోవడం లేదా అధిక వేగం కారణంగా నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో హైవేపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు వెంటనే రహదారిని క్లియర్ చేసి రాకపోకలను పునరుద్ధరించారు.

అంబులెన్స్ ప్రయాణంలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఘటన రహదారి భద్రతపై మరోసారి ఆందోళనలను వ్యక్తం చేసింది. ముఖ్యంగా హైవేలపై వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపివేయడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, తిరుపతి జిల్లాలో జరిగిన ఈ ఘోర ప్రమాదం ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది. ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రయాణిస్తున్న అంబులెన్స్‌కు ప్రమాదం సంభవించడం మరింత దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ప్రగతి సాధ్యం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ , మెదక్ మే 04:**
తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవలి ఎన్నికల ఫలితాలే దీనికి స్పష్టమైన నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు స్థిరత్వం, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు అంశాలను దృష్టిలో పెట్టుకొని తమ తీర్పు ఇచ్చారని మంత్రి రవీంద్ర తెలిపారు. కేంద్రం మరియు రాష్ట్రం ఒకే దిశలో పనిచేసినప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా రాష్ట్రాలకు చేరుతాయని, దీనివల్ల ప్రజలకు ప్రత్యక్ష



లాభం కలుగుతుందని వివరించారు. సుస్థిర ప్రభుత్వం ఉన్నప్పుడే దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు చేయడం సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. తరచూ ప్రభుత్వ మార్పులు జరిగితే అభివృద్ధి కార్యక్రమాలు అంతరాయం కలుగుతాయని అన్నారు. ప్రజలు ఈ అంశాన్ని గుర్తించి స్థిరత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా మరింత పెరిగిందని మంత్రి రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రభావం పెరిగిందని, విదేశీ పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి వంటి అంశాల్లో దేశం ముందంజలో ఉందని పేర్కొన్నారు. మోదీ విజన్ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో నారా చంద్రబాబు నాయుడు విజన్ కూడా అభివృద్ధికి దోహదపడుతోందని మంత్రి రవీంద్ర తెలిపారు. సాంకేతికత, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి రంగాల్లో తీసుకుంటున్న చర్యలు రాష్ట్రానికి మేలు చేస్తున్నాయని చెప్పారు. కేంద్రంరాష్ట్రం కలిసి పనిచేస్తే అభివృద్ధి ఫలితాలు మరింత వేగంగా ప్రజలకు చేరుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ నేతలకు మంత్రి రవీంద్ర అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఇప్పుడు వారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల్లో వచ్చిన విజయాన్ని మరింత బాధ్యతగా తీసుకొని ప్రజల సేవలో నిమగ్నం కావాలని సూచించారు. ఎన్డీఏ కూటమి దేశవ్యాప్తంగా బలపడుతోందని మంత్రి రవీంద్ర అభిప్రాయపడ్డారు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతు ఇస్తున్నారనే సంకేతంగా ఈ ఫలితాలను చూడవచ్చన్నారు. భవిష్యత్‌లో మరింత బలమైన పాలన అందించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. మొత్తంగా, డబుల్ ఇంజిన్ సర్కార్ భావనకు ప్రజల మద్దతు పెరుగుతోందని ఈ ఎన్నికల ఫలితాలు మరోసారి స్పష్టం చేశాయని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే vప్రభుత్వాల ముఖ్య లక్ష్యమని అన్నారు.

# కేరళలో యూడీఎఫ్ ఘన విజయం

- 140లో 102 సీట్లు సాధించి యూడీఎఫ్ ఘన విజయం
- పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనకు ముగింపు పలికిన ఓటర్లు
- సీఎం పినరయి విజయన్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టం
- యువత, మధ్యతరగతి ఓటర్లు యూడీఎఫ్ వైపు మొగ్గు
- 35 స్థానాలకు కుదేలైన ఎల్‌డీఎఫ్
- ఎన్డీఏ కూటమి కేవలం 3 స్థానాలకే పరిమితం
- అభివృద్ధి–సంక్షేమ అజెండాతో కాంగ్రెస్ కూటమి గెలుపు
- రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు
- జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహం
- కేరళ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాందిచేతుల్లోనేనన్న విదేశాంగ ప్రతినిధి
- ప్రతిపాదనలపై సమీక్షిస్తానన్న డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య

కేరళ వెలుతురు మే 04:

కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పుకు నాంది పలికాయి. మొత్తం 140 నియోజకవర్గాలకు గాను యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కూటమి ఏకంగా 102 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఈ కూటమి ఘన విజయం సాధించడంతో రాష్ట్రంలో అధికార పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా అధికారంలో కొనసాగిన లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఈసారి ప్రజల తీర్పుతో గట్టి ఎదురుదెబ్బ తిన్నది. కేవలం 35 స్థానాలకే పరిమితమవడంతో ఆ కూటమి ప్రభావం గణనీయంగా తగ్గిపోయింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత ఈ ఫలితాల్లో స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ ఎన్నికల్లో ఓటర్లు మార్పు కోరుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గత పదేళ్ల పాలనపై పెరిగిన అసంతృప్తి, అభివృద్ధి-సంక్షేమ అంశాలపై ఉన్న ఆశలు కలిసి యూడీఎఫ్‌కు అనుకూలంగా మారాయి. ముఖ్యంగా యువత, మధ్యతరగతి వర్గాలు పెద్ద ఎత్తున యూడీఎఫ్ వైపు మొగ్గు చూపడం ఈ విజయంలో కీలకంగా మారింది. ఇక రాష్ట్రంలో తమ స్థావరాన్ని బలోపేతం చేసుకోవాలని ప్రయత్నించిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి మాత్రం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. కేవలం 3 స్థానాలకే పరిమితమవడంతో ఈ కూటమి వ్యూహాలు ఫలించలేదని స్పష్టమైంది. యూడీఎఫ్ సాధించిన ఈ భారీ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకున్న తమ వ్యూహాన్ని ప్రజలు ఆమోదించారని కూటమి నాయకులు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకమైన పాలన అందిస్తామని వారు హామీ ఇచ్చారు. కీలక నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులు భారీ ఆధిక్యతను నమోదు చేయడం ఈ విజయం ఎంత స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమానంగా మద్దతు లభించడం కూటమి బలాన్ని సూచిస్తోంది. విపక్షాల ఐక్యత కూడా ఈ ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫలితాలతో ఎల్‌డీఎఫ్ తన వ్యూహాలను పునఃసమీక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పదేళ్ల పాలనలో చోటుచేసుకున్న లోపాలు, ప్రజల్లో పెరిగిన అసంతృప్తి వంటి అంశాలను విశ్లేషించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాల్సిన




అవసరం ఉంది. ఇక యూడీఎఫ్‌కు ఈ విజయం పెద్ద బాధ్యతను కూడా తీసుకొచ్చింది. రాబోయే ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కూటమి నేతలు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు.

# బెంగాల్ సీఎం రేసులో సువేందు, దిలీప్

పశ్చిమ బెంగాల్ వెలుతురు మే 04:

2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుకు దారి తీస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయానికి చేరువలో నిలుస్తుండటంతో, తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అన్న అంశంపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. దీర్ఘకాలంగా తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగిన రాష్ట్రంలో కమలనాథుల ఎదుగుదల రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పీఠం కోసం ప్రధానంగా ఇద్దరు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. సువేందు అధికారి మరియు దిలీప్ ఘోష్ మధ్య పోటీ హోరాహోరీగా మారింది. ఇద్దరూ తమ తమ బలాలతో పార్టీ అధిష్ఠానం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్న సువేందు అధికారి సీఎం రేసులో ముందంజలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన రాజకీయ ప్రయాణం, వ్యూహాత్మక నైపుణ్యం, దూకుడైన శైలి ఆయనకు పెద్ద ప్లస్‌గా మారాయి. ముఖ్యంగా మమతా బెనర్జీకి సవాల్ విసురుతూ భవానీపూర్‌లో గట్టి పోటీ ఇవ్వడం ఆయన స్థాయిని మరింత పెంచింది. ఇక నందిగ్రామ్ రాజకీయ ప్రస్థానం సువేందు అధికారికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. గత ఎన్నికల్లో మమతా బెనర్జీని ఓడించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆయన పేరు మారుమోగింది. ఈ విజయంతో ఆయనకు కేడర్‌లో బలమైన స్థానం ఏర్పడింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలపై ఆయనకు ఉన్న పట్టు సీఎం అభ్యర్థిత్వానికి బలం చేకూరుస్తోంది. ఎన్నికల ప్రచారంలో హిందూ ఓట్ల ఏకీకరణలో సువేందు అధికారి కీలక పాత్ర పోషించారు.



ఆయన నిర్వహించిన సభలు, ప్రచార వ్యూహాలు పార్టీకి గణనీయమైన మద్దతును తీసుకువచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంశం కూడా ఆయనకు అదనపు అర్హతగా మారింది. మరోవైపు దిలీప్ ఘోష్ కూడా సీఎం రేసులో వెనుకబడి లేరు. రాష్ట్ర బీజేపీకి పునాది వేసిన నేతల్లో ఒకరైన ఆయనకు కేడర్‌లో మంచి గుర్తింపు ఉంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో సంస్థాగతంగా బలపరిచిన అనుభవం ఆయనకు పెద్ద బలం. ఈ ఎన్నికల్లో ఖరగ్‌పూర్ సదర్ నుంచి పోటీ చేసిన దిలీప్ ఘోష్, క్షేత్రస్థాయి నాయకుడిగా తన స్థానాన్ని మరింత బలపరిచారు. ఆయనకు 'సన్ ఆఫ్ ది సాయిల్' అనే ఇమేజ్ ఉండటం కూడా పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది. స్థానిక నేతగా ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను బీజేపీ అధిష్ఠానం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. దిలీప్ ఘోష్‌కు ఆర్ఎస్ఎస్ అనుబంధం కూడా కీలకంగా మారుతోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్తో ఆయనకు ఉన్న అనుబంధం పార్టీ సిద్ధాంతపరమైన బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది అధిష్ఠానం నిర్ణయంలో ఒక ముఖ్య అంశంగా నిలిచే అవకాశం ఉంది. ఇద్దరు నేతలు తమ తమ శైలిలో పార్టీ ఎదుగుదలకు కృషి చేసినవారే. ఒకవైపు దూకుడు, వ్యూహాత్మకత కలిగిన సువేందు అధికారి ఉంటే, మరోవైపు సంస్థాగత బలం, కేడర్ ఆధారిత రాజకీయాలతో ఎదిగిన దిలీప్ ఘోష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఎంపిక విషయంలో బీజేపీ అధిష్ఠానం ఏ దిశగా అడుగులు వేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కమలనాథుల విజయం దాదాపు ఖాయమవుతున్న తరుణంలో, సీఎం ఎంపిక రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశను నిర్దేశించే అవకాశం ఉంది. అధిష్ఠానం తీసుకునే నిర్ణయం కేవలం పార్టీ భవిష్యత్తుకే కాకుండా, బెంగాల్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది.

# కేరళ లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

(మొదటి పేజీ తరువాయి)

పేరుమీద రాజకీయాలు చేయడమే శాశ్వతం అనుకుంటున్నారు.. ప్రజాస్వామ్యం తప్పకుండా గెలుస్తుంది. కేరళ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల కేసి వేణుగోపాల్ నాయకత్వంలో సతీషన్ , చేణితల గారికి అభినందనలు. రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ ,మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కేరళ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది..ఇతర రాష్ట్రాల ఫలితాలు గమనిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అధికారం కోసం అడ్డదారులు తొక్కలేదు ఓడిన గెలిచిన ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల్లోనే ఉంటాం. ప్రజాస్వామ్య రక్షణ కు దేశ ప్రజలు తిరిగి కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకొస్తారు.. తెలంగాణ లో భారతీయ జనతా పార్టీకి అవకాశం లేదు..తెలంగాణ ఏర్పాటు పట్ల తెలంగాణ విభజన పట్ల అవహేళన గా మాట్లాడిన వారిని తెలంగాణ ప్రజలు నమ్మరు. పగటి కలలు కంటూ బీజేపీ నేతల ప్రకటనలు చూస్తుంటే నవ్వొస్తుంది..

# ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌తో కలిసొచ్చేది ఎవరు?

వెలుతురు మే 04:

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్‌కు చెందిన టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం చూస్తే 109 స్థానాలు వరకు ఆ పార్టీ గెలుపొందే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మాత్రం 118 మంది ఎమ్మెల్యేల బలం కావాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటులో విజయ్‌తో కలిసొచ్చేది ఎవరనే ప్రశ్న తలెత్తుతోంది. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటులో టీవీకే పార్టీకి కాంగ్రెస్, పీఎంకే, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు డీఎంకే కూటమిలో ఉండగా.. అన్బుమణి రాందాస్ నేతృత్వంలోని పీఎంకే మాత్రం ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉంది. ఫలితాలు వెల్లడవుతున్న వేళ.. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో కలిసి రావాలని కాంగ్రెస్‌కు విజయ్ తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు టీవీకే నుంచి కాంగ్రెస్‌కు ఆహ్వానం అందినప్పటికీ.. ఇండియా కూటమి పక్షమైన డీఎంకేతో కలిసి వెళ్లేందుకు హస్తం పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపింది. ప్రస్తుత ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు ఐదు సీట్లు, పీఎంకేకు 5, లెఫ్ట్ పార్టీలకు చెరో 2 సీట్లు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. మొత్తం 14 మంది ఎమ్మెల్యేలు మద్దతు ఇస్తే విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. అయితే, చిన్న చిన్న పార్టీలను కలుపుకొని వెళ్లే బదులు.. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటే అన్నాడీఎంకేతో కలిసి వెళ్లే అంశాన్నీ తోసిపుచ్చలేమని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. తుది ఫలితాలు వెలువడ్డాక దీనిపై స్పష్టత రానుంది. విజయ్‌తో కలిసేది ఎవరో తేలాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే!

# యూపీఎస్సీ అభ్యర్థులకు వరంగా 'ప్రెప్‌మంకీ' యాప్

హైదరాబాద్, వెలుతురు మే 4:

యూపీఎస్సీ సహా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన మార్గదర్శకత్వం అందించేందుకు రూపొందించిన 'ప్రెప్‌మంకీ' అనే కృత్రిమ మేధస్సు ఆధారిత యాప్‌ను తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాంకేతికతను విద్యా రంగానికి అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం లభిస్తే ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని, డిజిటల్ విద్యా విప్లవంలో ఇలాంటి వినూత్న ఆలోచనలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. విద్యా నిపుణులు, సాంకేతిక నిపుణులు సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ యాప్‌లో స్మార్ట్ నోట్స్, సమాధానాల మూల్యాంకనం, అనుకూల



ప్రశ్నా బ్యాంకులు, తక్షణ పనితీరు విశ్లేషణ, మెంటార్ సహాయం వంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. ప్రెప్‌మంకీ వ్యవస్థాపక బృందంలో తలశిల రంజిత్, సుధాకర్, రామ్ అభినవ్ తేజ్, పావని, ఆకాశ్, మేఘనా రెడ్డి ఉన్నారు. దేశవ్యాప్తంగా వివిధ నేపథ్యాల నుంచి వచ్చే అభ్యర్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం, సరైన దిశానిర్దేశంతో విజయాన్ని అందించడం తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# కేరళలో కాంగ్రెస్ ఘన విజయం

హైదరాబాద్ వెలుతురు మే 04:

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) ఘన విజయాన్ని సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 140 స్థానాల్లో దాదాపు 100 సీట్లను కైవసం చేసుకోవడం చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ఈ విజయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, నాయకులు కేరళలో నిర్వహించిన ప్రచారం కూడా ఒక కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలు చేస్తున్న పాలనను చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరడం సానుకూల ప్రభావం చూపిందని తెలిపారు. కేరళలో సాధించిన ఈ విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే ఎన్నికల్లో మరోసారి విజయాన్ని సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. తమిళనాడులో ప్రజలు నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి విజయాన్ని అందించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. కొత్త రాజకీయ ప్రత్యామ్నాయానికి ప్రజలు మద్దతు ఇవ్వడం



స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ మొదటి నుంచే కుట్రపూరిత రాజకీయాలు చేపట్టిందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరిట టీఎంసీ అనుకూల ఓట్లను తొలగించడం, ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను సమీక్షించి ఇండియా కూటమిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. బీజేపీ కుట్ర రాజకీయాలను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలూ కలిసి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# 'టీవీకే అద్భుత ప్రదర్శన'.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్

వెలుతురు మే 04:

కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యూడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స్' వేదికగా చెప్పారు. తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. ''టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది. ఇక్కడి ప్రజల ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎప్పుడూ ముందుంటాం'' అని తెలిపారు.

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సత్తా చాటింది. 140 స్థానాలకుగానూ 102 కైవసం చేసుకుంది. దీంతో పదేళ్ల తర్వాత



రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టనుంది. మరోవైపు, తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే ఇప్పటివరకు 100కుపైగా స్థానాల్లో విజయం సాధించింది. పూర్తి ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.

# నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్

- **సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**
- **చిన్నారుల భవిష్యత్తుకు భరోసానివ్వడం మనందరి బాధ్యత**
- **సీఎంసీ కమిషనర్ సృజన**









**నార్సింగి వెలుతురు మే 04:** నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వర్క్ సైట్ స్కూల్'ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మరియు సీఎంసీ కమిషనర్ సృజన కలిసి ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ మరియు రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా కేంద్రం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు లభించనుంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వలస కార్మికుల శ్రమ ఎంతో ఉందని, వారికి రక్షణ కల్పించి భరోసానివ్వాల్సిన బాధ్యత మనపై ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖలైన జిహెచ్ఎంసి, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్‌లతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు మరియు డెవలపర్లు సమిష్టిగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. చిన్నారులు ఈ దేశానికి ఆస్తి అని, వారిలో మంచి విలువలు నింపి, గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా ముందుకొచ్చిన రాజపుష్ప ప్రాపర్టీస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ క్యాంపుల్లో సరైన రక్షణ, మార్గదర్శనం లేని చిన్నారులు పెడదోవ పట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్ల ఈ పిల్లలపై అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా పిల్లలకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించి, వారిని నేరాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సైబరాబాద్ లో 100 కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాదిమంది చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా వారు త్వరగా నేర్చుకుంటారని సూచించారు. తక్కువ సమయం లో ఇంత చక్కటి ఆలోచన కు కార్యరూపం కల్పించిన నార్సింగి స్టేషన్ హౌస్ అధికారి హరికృష్ణా రెడ్డికి సీపీ అభినందనలు తెలిపారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే క్రమంలో కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ను కూడా ఒక బాధ్యతగా తీసుకుంటామని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. బతుకుతెరువు కోసం వలస వచ్చిన కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేసిన సైబరాబాద్ సీపీ ని ఆమె అభినందించారు. ఈ పిల్లలకు విలాసవంతమైన జీవితం ఇవ్వలేకపోయినా, ఒక మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్ కార్యక్రమం ఒక రోజుకు పరిమితం కాకుండా, ఒక శాశ్వత వ్యవస్థలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఇందుకోసం సీఎంసీ తరపున కేర్ టేకర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లల వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వలస కార్మికుల పిల్లలు సురక్షితమైన ప్రదేశంలో పెరుగుతూ, సమాజంపై నమ్మకంతో గొప్ప పౌరులుగా ఎదగాలని, ఈ దిశగా పోలీస్ శాఖతో కలిసి సైబరాబాద్ మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో పని చేస్తుందని కమిషనర్ సృజన స్పష్టం చేశారు. రాజపుష్ప ఫౌండేషన్ శ్రీమతి పుష్పలీల మాట్లాడుతూ ప్రస్తుతం ఈ క్యాంప్ లో జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం వంటి రాష్ట్రాల నుండి వచ్చిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా వసతులు కల్పించామన్నారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఒక మహిళా టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలోనే ఈ తరహాలో ఒక పూర్తిస్థాయి పాఠశాలను వర్క్ సైట్ వద్ద ప్రారంభించడం ఇదే మొదటిసారి కావచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఇటువంటి పాఠశాలలను రాజపుష్ప ఫౌండేషన్ తరపున శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసి, కార్మికుల బిడ్డలకు విద్యా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆమె స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ వలస కార్మికుల బిడ్డలందరికీ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లోని పిల్లలకు పాఠశాల వసతి కల్పించి, వారు చదువుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. మధ్యహ్న భోజన వసతి కూడా అక్షయ పాత్ర ద్వారా అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజపుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం - నేల ఆరోగ్యం మన బాధ్యత



**మునుగోడు వెలుతురు మే 04:** ప్రజా పాలన ప్రగతి నివేదన 99 రోజుల ప్రణాళికలో రైతు వారోత్సవం లో భాగంగా సోమవారం రోజున కొంపెల్లి రైతు వేదిక నందు నేల ఆరోగ్యం, నేల సంరక్షణ మట్టి నమూనా విశ్లేషణ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎరువుల వాడకం మరియు నానో యూరియా పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనాలు సేకరించే విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది. అంతేకాకుండా గత నెలలో సేకరించిన మట్టి నమూనాల యొక్క వివరాల కార్డులను సాయిల్ హెల్త్ కార్డు లను కొంపెల్లి సర్పంచ్ జీడిమడ్ల నిర్మల గారి చే మరియు ఉపసర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా రైతులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య గారి చేతుల మీదుగా చల్మెడ క్లస్టర్ రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొంపెల్లి చల్మెడ సర్పంచులు జీడిమడ్ల నిర్మల గారు బండ మీది యాదయ్య గారు కొంపల్లి ఉపసర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి గారు వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్ ఎస్ కే వాహీద్ మరియు రైతులు లాలయ్య మల్లారెడ్డి వీరమల్ల భాస్కర్, పరమేష్ కనకాల లింగస్వామి, శ్రీశైలం, వేణు కుమార్ మందుల బీరయ్య, శంకర్ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com